తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్
94949 23460



https://epaper.tharangalu.in
RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
ఆదివారం
8- జనవరి
2026
సంపుటి 109
సంచిక 3
వెల రూ. 500

Published From: Hyderabad, Circulated::Hyderabad,Nalgonda,khammam,Rangareddy, Sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,krishna


# ఎనిమిదేండ్లు మనమే



**బీఆర్ఎస్, బీజేపీ కలిసి కుట్రలు**
**ప్రాజెక్టులను మరుగున పడేసిన కేసీఆర్**
**-ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో నారాయణపూర్ బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి**

వికారాబాద్,ఫిబ్రవరి 7,(తరంగాలు): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు బీజే పీ, బీఆర్ఎస్ కుట్రలు చేస్తున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. 'రాసిపెట్టుకో కేసీఆర్.. కల్వకుంట్ల కిషన్‌రావు ఎనిమిదేండ్లు మేమే అధికారంలో ఉంటాం.. తెలంగాణలో కొనసాగేది ఇందిరమ్మ పాలనే అని ఆయన ఉద్ఘాటించారు. శనివారం వికారాబాద్ జిల్లా పరిగి మండలంలోని నారాయణపూర్‌లో 'ప్రజా పాలన- ప్రగతి బాట' బహి రంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. బీఆర్ఎస్, బీజేపీది ఫెవికాల్ బంధం అని.. తాండూరు మున్సిపాలిటీలో బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థులకు బీఆ ర్ఎస్ కార్యాలయంలో బీ-ఫామ్‌లు ఇవ్వడమే అందుకు నిదర్శనమన్నారు. బీఆర్ ఎస్ నాయకులు ఎన్నికల్లో అడ్డామీద నిలబడి కొట్లాడాలి కానీ, చీకటి ఒప్పందాలు దేనికని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారుబీఆర్ఎస్‌ను అసెంబ్లీ, పార్లమెంట్, పంచాయతీ ఎన్నికల్లో బొందపెట్టినా మున్సిపాలిటీల్లో ఓట్లు అడిగేందుకు మళ్లీ వస్తున్నారని ఆయన దుయ్యబట్టా రు. బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి జరగదని, కాంగ్రెస్ అభ్య ర్థులను గెలిపిస్తే అభివృద్ధి మీ ముందు ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు. వికారాబాద్ జిల్లా అభివృద్ధికి ఎన్ని నిధులైన కేటాయిస్తామని తెలిపారు. మీ సమస్యలను పరిష్కరించాలంటే మోదీని చూసి ఓటేస్తే, ఈ గల్లీలో ఉండే లీడర్ మనకు పనిచేయకపోతే.. పోయి మోదీని అడగాలా అని సీఎం ప్రశ్నించారు. పెళ్లి పెద్దను చూసి పెళ్లి చేస్తే, ఆ తర్వాత పిల్లగాడు

వివరాలు 2లో..



# భారత్ మధ్యంతర ఒప్పందం

**భారత ఉత్పత్తులపై 50% ఉన్న అమెరికా సుంకాలు 18 శాతానికి తగ్గింపు**
**రష్యా నుంచి చమురు దిగుమతులు నిలిపివేయాలని అమెరికా షరతు**
**రైతులు, సూక్ష్మ, మధ్య తరహార పరిశ్రమల ప్రయోజనాలకు భారత్ ప్రాధాన్యం**
**డెయిరీ, పౌల్ట్రీ, వ్యవసాయ, హస్తకళ, చేనేత, రంగాలకు మినహాయింపు**
**ప్లాస్టిక్, లెదర్, గృహాలంకరణ వస్తువులు**

వాషింగ్టన్/ న్యూఢిల్లీఫిబ్రవరి 7,(తరంగాలు): భారత్- అమెరికా మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందం ఖరారైంది. ఒప్పందానికి సంబంధించి ఇరుదేశాలు శనివారం సంయుక్తంగా అధికారిక ప్రకటన విడుదల చేశాయి. భారత ఉత్పత్తులపై మొత్తంగా 50శాతం అమలవుతున్న సుంకాలను, 18 శాతానికి తగ్గిస్తున్నట్లు అగ్రరాజ్యం ప్రకటించింది.భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే గ్రామీణ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయకుండా భారత్ ఒప్పందం చేసుకుని కోట్లాది మంది చిన్న, సన్నకారు రైతులు ఆధారపడిన రంగాల ప్రయోజనాలను కాపాడిందని, ఒప్పందంతో అమెరికన్ మార్కెట్‌లో భారతీయ ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. పాడి పరిశ్రమను నమ్ముకున్న పాడి రైతులకు భరోసానిస్తూ పాలు, పెరుగు, వెన్న, నెయ్యి, జున్ను వంటి డెయిరీ ఉత్పత్తులపై దిగుమతి సుంకాల తగ్గింపునకు భారత్ నిరాకరించిందిదేశ ఆహార భద్రతలో కీలకమైన గోధుమలు, బియ్యం, మొక్కజొన్న, రాగులు, జొన్నలు, సజ్జలు వంటి చిరుధాన్యాలు, పౌల్ట్రీ ఉత్పత్తులు, ఇతర మాంస ఉత్పత్తులనూ ఒప్పందం నుంచి మినహాయించింది. దీనివల్ల మన దేశీయ మార్కెట్‌లోకి వచ్చే విదేశీ ఉత్పత్తులు చౌకగా వచ్చే అవకాశం ఉండదు. అలాగే దిగుమతి పరంగా జన్యుమార్పిడి ఉత్పత్తులకు భారత్ అంగీకరించలేదు. దౌత్యపరంగా ఈ ఒప్పందం భారత్‌కు గొప్ప విజయం సాధించిందని విశ్లేషకులు భావిస్తున్నారుఅమెరికా షరతులురష్యా నుంచి ప్రత్యక్షంగా

వివరాలు 2లో..

## నాంపల్లి ఫోరెన్సిక్
# ల్యాబ్‌లో అగ్నిప్రమాదం

**ఫోన్ ట్యాపింగ్, ఓటుకు నోటు, విజయారెడ్డి కేసుల డేటాపై ఆందోళన**
**ఒకరికి అస్వస్థత.. తప్పిన ప్రాణాపాయం**
**షార్ట్‌సర్క్యూట్ కారణమని అధికారుల నిర్ధారణ**




2 లో

## పైసలు మావి..
# ప్రగతి మాది!

**కేంద్ర నిధులతోనే రాష్ట్ర ప్రభుత్వం నడుస్తోందని ప్రజలకు వివరించే ప్రయత్నం**
**ప్రచారంలో హిందుత్వ ఎజెండా కూడా..**

హైదరాబాద్, ఫిబ్రవరి 7,(తరంగాలు): మున్సిపల్ ఎన్నికల్లో ఒకవైపు బీఆర్ఎస్, మరోవైపు కాంగ్రెస్ నేతలు బీజేపీపై ఘాటైన విమర్శలు, ఆరోపణలు చేస్తుంటే వాటిని తిప్పికొట్టేందుకు అదేస్థాయిలో సరికొత్త ప్రచార ఎత్తుగడను, సరళిని ఎంచుకుంది. మాకూ అవకాశమివ్వాలని ప్రజలను వేడుకుంటోంది. పైసలు మావి.. .ప్రగతి మాది... ఓటు కూడా మాకే వేయాలని ఓటర్లను విజ్ఞప్తి చేస్తోంగ్రామాలకు, మున్సిపాలిటీలకు నిధులిచ్చేదే కేంద్ర

వివరాలు 2లో..

# గెలుపు వ్యూహాల్లో పార్టీలు

**అభ్యర్థుల ఎంపికలో సర్వేలే కీలకం**

-సూర్యాపేట, నల్గొండ, వరంగల్, కరీంనగర్, సంగారెడ్డి, ఖమ్మంఫిబ్రవరి 7,(తరంగాలు): రాష్ట్రంలోని 7 నగర పాలకసంస్థలు, 116 పురపాలక సంఘాలకు ఫిబ్రవరి 11న జరగనున్న ఎన్నికల్లో అభ్యర్థులను విజయ తీరాలు చేర్చేందుకు రాజకీయ పార్టీలు వ్యూహాల్లో తలమునకలుగా ఉన్నాయి. సర్వేలు కీలకం కాను న్నాయి. చాలాచోట్ల ఆయా పార్టీల పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితరులు ఈ ఎన్నికలను ప్రతిష్ఠా త్మకంగా తీసుకొని శ్రమిస్తున్నారు.ఉమ్మడి జిల్లాల వారీగా పరిస్థితి. మహబూబ్‌నగర్ జిల్లాలో పార్టీ రహితంగా జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్-భారాస అనుచరులు




హోరాహోరీ తలపడ్డారు. సీఎం రేవంత్ సొంత జిల్లా కావడంతో కాంగ్రెస్ నేతలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుం టున్నారు. మంత్రులు జూపల్లి

వివరాలు 2లో..

# పౌల్ట్రీ, డెయిరీ రంగాలకు ఎలాంటి నష్టం ఉండదు

**వ్యవసాయం, హస్తకళ, చేనేత రంగాలకు కూడా..-సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలకు ఒప్పందం వర్తించదు-కేంద్ర వాణిజ్య, పరిశ్రమలశాఖ మంత్రి పీయూష్ గోయల్**

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7,(తరంగాలు): అమెరికా భారత్ మధ్య కుదిరిన మధ్యంతర వాణిజ్య ఒప్పందంతో డెయిరీ, పౌల్ట్రీ, వ్యవసాయ రంగాలతో పాటు హస్తకళలు, చేనేత రంగాలకు ఎలాంటి నష్టం ఉండదని కేంద్ర వాణిజ్య, పరిశ్రమలశాఖ మంత్రి పీయూష్ గోయల్ స్పష్టం చేశా రు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకూ ఒప్పందం వర్తించదని, వాటికి ఎలాంటి హానీ ఉండదని తేల్చిచెప్పారు. తాజా ఒప్పందం భారత్‌కు అపారమైన ప్రయోజనాతు ఒనగూరుస్తుందని ఆకాంక్షించారన్యూఢిల్లీలో శని వారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఒప్పందం ద్వారా అమెరికా మార్కెట్‌లో భారతీయ ఉత్పత్తులకు మునుపెన్నడూ లేని విధంగా డిమాండ్ పెరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. మన



గ్రామీణ జీవనోపాధులు కాపాడుతూనే, అంతర్జాతీయ మార్కెట్లో మన ఉత్పత్తులకు పెద్దపీట వేయడం ఈ ఒప్పందంలోని గొప్ప విశేషమని

వివరాలు 2లో..

# గిగ్ వర్కర్ల సమ్మె

**డిమాండ్లు నెరవేర్చకపోతే మార్చి 22, 23న మళ్లీ సమ్మె**





2 లో

# దేశ క్వాంటమ్ నిర్దేశకులం మనమే

**అమరావతి క్వాంటమ్ వ్యాలీ శంకుస్థాపన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

అమరావతిఫిబ్రవరి 7,(తరంగాలు): హైటెక్ సిటీ హైదరాబాద్‌కు గేమ్‌ఛేంజర్‌గా మారితే.. అమరావతి క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ దేశానికి గేమ్‌ఛేంజర్ కానుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాజధాని అమరావతిలో 'అమరావతి క్వాంటమ్ వ్యాలీ (ఏక్యూవీ)' భవన నిర్మాణానికి కేంద్ర శాస్త్ర, సాంకేతికశాఖ సహాయమంత్రి జితేంద్రసింగ్‌తో కలిసి శనివారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో చంద్రబాబు మాట్లాడారు. 'ప్రపంచశ్రేణి ప్రమాణాలతో నిర్మించే అమరావతి క్వాంటమ్ వ్యాలీ భారత్ క్వాంటమ్ భవిష్యత్తును నిర్దేశించే ప్రదేశంగా మారుతుంది. ఇక్కడి




నుంచి క్వాంటమ్ వేగంతో నిర్ణయాలు తీసుకుంటాం. పనులు జరిగేలా చూస్తాం. వచ్చే 40ఏళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఇవన్నీ చేపట్టాం. డ్రోన్ సిటీ,

వివరాలు 2లో..

# గ్యారెంటీల గారడీ

**ఎమ్మెల్యే పోచారం కారు గుర్తుపై గెలిచి కాంగ్రెస్‌లో చేరారు**
**కామారెడ్డి జిల్లా రోడ్ షోలలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



2 లో

Print to PDF without this message by purchasing novaPDF (http://www.novapdf.com/)

## పౌల్ట్రీ, డెయిరీ రంగాలకు ఎలాంటి నష్టం ఉండదు

మొదటి పేజీ తరువాయి

కొనియాడారువికసి త్ భారత్ 2047' లక్ష్య సాధనలో ఈ ఒప్పందం ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అమెరికా నుంచి ఎర్ర జొన్నలు, ట్రీ నట్స్, వైన్, స్పిరిట్స్ వంటి వస్తువులకు మాత్రమే దిగుమతి రాయితీలు ఇస్తున్నామని, ఇతర వస్తువులకు ఎలాంటి మినహాయింపులు లేవని తేల్చిచెప్పారు. దేశీయ రైతులకు పోటీ ఎదురయ్యే ఎలాంటి రంగాన్ని కూడా ఒప్పందంలో చేర్చలేదని స్పష్టం చేశారు.ఒప్పందం ద్వారా భారత ఎగుమతిదారులకు సుమారు 30 ట్రిలియన్ డాలర్ల మార్కె ట్ అందుబాటులోకి రానుందని అంచనా వేశారు. అలాగే భారత్ నుంచి అమెరికాకు ఎగుమతయ్యే టీ, కాఫీ, మసాలా దినుసులు, పండ్లు, కొబ్బరి నూనె తదితర వస్తువులకు ఎలాంటి పన్నులు ఉండవని ప్రకటించారు. వ్యవసాయ ఉత్పత్తులతోపాటు 13 బిలియన్ డాలర్ల విలువైన మెడిసిన్ (ఫార్మా), వజ్రాలు, ఆభరణాలు, స్మార్ట్ ఫోన్లు, విమాన, ఆటోమొబైల్ విడిభాగాల ఎగుమతులకూ సుంకాల నుంచి వెసులుబాటు లభిస్తుందని వివరించారుఏడాది నుంచి రాత్రింబవళ్లు సాగించిన చర్చల ఫలితంగానే ఈ అద్భుతమైన ఒప్పం దం సాకారమైందని పేర్కొన్నారు. వచ్చే నెల లో రెండు దేశాలు ఈ చారిత్రాత్మక ఒప్పందం పై తుది సంతకాలు చేయనున్నాయని వివరించారు. అమెరికా నుంచి వచ్చే జన్యుమార్పిడి ఉత్పత్తులను భారత్‌లోకి అనుమతించబోమని ఆయన ఖరాఖండిగా చెప్పారు.

## గెలుపు వ్యూహాల్లో పార్టీలు

మొదటి పేజీ తరువాయి

చేయించారు. భారాస నుంచి శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మారెడ్డి, నిరంజన్‌రెడ్డి, సమన్వయకర్తలు కసరత్తు చేస్తున్నారు. భాజపా నుంచి ఎంపీ డీకే అరుణ వ్యూహాలు రచిస్తున్నారు. నల్గొండ జిల్లాలో ఇద్దరు ఎంపీలు, 11 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ వారే ఉన్నారు. సర్వే ఆధారంగా బీఫాంలు అందించనున్నారు. ఎంఐఎం పార్టీ నాయకులతోనూ చర్చలు సాగిస్తున్నట్లు సమాచారం. భారాసలో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు తమ పరిధిలోని పురపాలికల్లో సమావేశాలు నిర్వహిస్తూ సర్వేలు చేయించి అభ్యర్థుల జాబితాను సిద్ధం చేశారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు పార్టీ నేతల్ని సమన్వయం చేసుకుంటూ పురపోరుకు కసరత్తు చేస్తున్నారు ఖమ్మం జిల్లాలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యేలు అభ్యర్థులను ఎంపిక చేస్తున్నారు. భారాస నుంచి వద్దిరాజు రవిచంద్ర, పువ్వాడ అజయ్‌కుమార్, ఇతర ముఖ్యనేతలు అభ్యర్థుల ఎంపికలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. భాజపా కూడా కసరత్తు చేస్తోంది. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కొత్తగూడెం పీఠంపై సీపీఐ జెండాను ఎగరవేయాలని ప్రయత్నం చేస్తున్నప్పటికీ మరోవైపు కాంగ్రెస్‌తో పొత్తు అంశంపై చర్చలు జరుపుతున్నారు. సీపీఎం ఇప్పటికే కాంగ్రెస్‌తో పొత్తు కుదుర్చుకుంది వరంగల్ జిల్లాలో ఇద్దరు ఎంపీలు, 11 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ వారే ఉన్నారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ సమన్వయం చేస్తున్నారు. భారాస సైతం పట్టు నిలుపుకొనే ప్రయత్నాల్లో ఉంది. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఇతర నేతలు మున్సిపాలిటీల్లో సమావేశాలు నిర్వహించి సమన్వయకర్తలతో కలిసి జాబితాలను సిద్ధం చేశారు. భాజపా ఈ సారి బలమైన సామాజిక వర్గాల వారికి అవకాశాలిచ్చి..గట్టి పోటీనివ్వాలనే ఆలోచనతో ముందుకెళ్తోం కరీంనగర్ కార్పొరేషన్‌పై భాజపా దృష్టి సారించింది. కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలకంగా వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్‌లో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌లు నాయకులతో సమన్వయం చేస్తున్నారు. భారాసలో కేటీఆర్, గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్ పర్యవేక్షిస్తున్నారు. కార్పొరేషన్‌లో మేయర్ ఎంపికలో కీలకంగా ఉండే స్థాయిలో డివిజన్లు గెలవాలనే ఆలోచనతో ఎంఐఎం ఉం ఆదిలాబాద్ జిల్లాలో పాగా వేసేందుకు మూడు పార్టీలు వ్యూహాలు సిద్ధం చేశాయి. మంత్రి వివేక్, ఆయన సోదరుడు వినోద్, ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులు కసరత్తు చేస్తున్నారు. భారాస నుంచి మాజీ మంత్రి జోగురామన్న, ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు శ్రేణులను ఏకతాటిపైకి తీసుకొచ్చే ప్రయత్నం చేశారు. భాజపా ఎమ్మెల్యేలు నేతలతో సమావేశాలు ఏర్పాటు చేశారు. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను దాదాపు పూర్తి చేశారు. మెదక్ జిల్లాలో కాంగ్రెస్ నుంచి మంత్రులు దామోదర్ రాజనర్సింహ, వివేక్, అజారుద్దీన్, ఎమ్మెల్యేలు సమన్వయం చేస్తున్నారు. ఇప్పటికే సంగారెడ్డి, సదాశివపేట పుర వార్డుల అభ్యర్థులను ప్రకటించారు. గజ్వేల్, తూప్రాన్‌లలో కొన్ని పేర్లను వెల్లడించారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావుతో పాటు ఐదుగురు ఎమ్మెల్యేలు.. ఇతర పార్టీలకు చెందిన వారిని భారాసలోకి ఆహ్వానిస్తున్నారు. కొందరి అభ్యర్థులను కూడా ప్రకటించారు. భాజపా తరఫున ఎంపీ రఘునందన్‌రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి వ్యూహాలు పన్నుతున్నారు నిజామాబాద్ జిల్లాలో ముగ్గురు ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ భాజపా నుంచి ఉండడంతో ఎలాగైనా నిజామాబాద్ మేయర్ పీఠం దక్కించుకోవాలని పార్టీ పావులు కదుపుతోంది. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ సొంత జిల్లా కావడం.. నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉండడంతో, మజ్లిస్ పార్టీ మద్దుతుతో నిజామాబాద్ మేయర్ పీఠంతో పాటు, బోధన్ మున్సిపాలిటీని చేజిక్కించుకోవాలని కాంగ్రెస్ చూస్తోంది. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ వ్యూహాలు రచిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో భారాస నుంచి బాల్కొండ ఎమ్మెల్యే తన సొంత ప్రాంతమైన భీమ్‌గల్ పురపాలికను గెలిపించుకోవడానికి శతవిధాలా ప్రయత్నిస్తున్నారు.

# గ్యారెంటీల గారడీ

కామారెడ్డి/బాన్సువాడ/బిచ్కుంద/ఎల్లారెడ్డి (ఫిబ్రవరి 7 : 'ఆలోచించండి.. ఆగమాగం కాకండి.. కాంగ్రె సోళ్లు దొంగలు.. దండుపాళ్యం ముఠా సభ్యులు అని ప్రజలు గమనించాలి. గ్యారెంటీలంటూ కాంగ్రెసోళ్లు గారడీ చేస్తున్నారు' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేయిచ్చారని, బీజేపీ ప్రజలకు చెవిలో పువ్వు పెట్టారని, గరీబోళ్లకు మాత్రం బీఆర్ఎస్ న్యాయం చేసిందని.. అందుకే కారు గుర్తుకే ఓటేయాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారుఆ రెండు పార్టీలను ఎదుర్కోవాలి, ధైర్యంగా నిలబడాలి అని చెప్పారు. ఢిల్లీలో రాహుల్ బాబా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి చౌకీదారు అంటుంటే.. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నరేంద్ర మోదీకి బడే భాయ్ అంటూ చెప్పడం ఏంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వెంటనే రైతు భరోసాను పదివేల నుంచి రూ.15,000 పెంచి రైతులకు ఇస్తానని మోసం చేసిందని ఆయన ఆరోపించారఅంతేకాకుండా ఆరు గ్యారెంటీలు 420 హామీలు 2,000 నుంచి 4 వేలకు పింఛను ఇస్తానని చెప్పి ప్రజలను మోసం చేసిందన్నారు. రైతుబంధు, రైతు బీమా, కేసీఆర్ కిట్, మహిళలకు రూ. 2,500 పింఛన్, ఇంటర్ విద్యార్థినులకు స్కూటీలు వంటి అనేక హామీలు తుంగలో తొక్కి కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వంపై బురద జల్లడమే పనిగా రేవంత్‌రెడ్డి దండుపాళ్యం ముఠా సభ్యులు రాష్ట్రంలో పని చేస్తున్నారన్నాంమున్సిపల్ ఎన్నికల్లో భాగంగా కామారెడ్డి జిల్లా బాన్సువాడ, బిచ్కుంద, ఎల్లారెడ్డి మున్సిపాలిటీల పరిధిలో శనివా రం నిర్వహించిన బీఆర్ఎస్ రోడ్ షోలలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి పాలన అస్తవ్యస్తంగా ఉందని, యూరియా కొరతతో రైతులను ఇబ్బందుల గురిచేస్తుందని అన్నారు. రూ. 4,000 పింఛన్ తీసుకున్న వాళ్లు కాంగ్రెస్‌కు ఓటు వేయండి అని 2,000 పింఛన్ తీసుకున్నవాళ్లు బీఆర్ఎస్‌కు ఓటేయాలని ఆయన తెలిపారుమార్పు కోరుకొని కాంగ్రెస్ వాళ్లకు ఓట్లు వేసి మోసపోయారన్నారు.

బాన్సువాడ, జుక్కల్, ఎల్లారెడ్డి, నియోజకవవర్గాలలో పదివేల డబుల్ బెడ్ రూమ్ ఇచ్చింది కేసీఆర్ అని చెప్పారు. అదేవిధంగా బాన్సువాడ నియోజకవర్గ అభివృద్ధి కొరకు పదివేల కోట్లు నిధులు మంజూరుచేసి, అభివృద్ధి చేపట్టింది నిజం కాదా అని ప్రజలను ప్రశ్నించారు. మున్సిపల్ ఎన్నికల్లో గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, కాంగ్రెస్ పాలన మోసాలను ప్రజలు గమనించి ఓటు వేయాలని కేటీఆర్ చెప్పారప్రజాపాలన అంటూ ప్రజలను మోసంచేసి మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని చూస్తున్నదని, కాంగ్రెస్ పార్టీని బొందపెట్టి కారు గుర్తుకే ఓటువేయాలని పిలుపునిచ్చారు. బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి కారు గుర్తుపై గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి చేరారని, ఆయన తక్షణమే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలోకి రావాలన్నారు. ప్రజలు ఇచ్చే తీర్పును స్వీకరించాలని సవాలు విసిరారుబాన్సువాడ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఎక్కడ లేనివిధంగా అభివృద్ధి చేశామని ఆయన తెలిపారు. 6 గ్యారంటీలను ప్రశ్నిస్తే సీఎం రేవంత్‌రెడ్డి బూతులు తిడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పండుగ తోఫాలు మాయమయ్యాయని, సంక్షేమ పథకాలన్నీ బంద చేశారని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ రోడ్ షోలలో మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ముజీబుద్దిన్, జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హనుమంతు షిండే, ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారుకాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దురాష్ట్రం లో అభివృద్ధి అంటే మాజీ సీఎం కేసీఆర్ అని తెలంగాణ అంటే కేసీఆర్ అని ప్రజల గుండెల్లో చిరస్మ రణీయమని కేటీఆర్ అన్నారు. కాం గ్రెస్‌ను నమ్మి మరోసారి మోసపోవద్దని ఓటర్లతో అన్నారు. శనివారం ఎల్లారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కార్నర్ మీటింగ్ సమావేశంలో ఆయన మాట్లాడారు..బీఆర్ఎస్ ప్రభు త్వం ఎల్లారెడ్డి నియోజకవర్గానికి సుమారు రూ.200 కోట్ల నిధులతో అభివృద్ధి చేసిందన్నారు. ఎల్లారెడ్డి మున్సిపల్ పట్టణం అభివృద్ధి పార్టీ గుర్తు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారుకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు జాజాల సురేందర్, జనార్దన్‌గౌడ్, స్టార్ క్యాంపెయినర్ మనోహర్‌రెడ్డి, ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు ప్రతాపరెడ్డి, ఎల్లారెడ్డి మాజీ ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు ఏగుల నరసింహులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జలంధర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ పాల్గొన్నారు.

# దేశ క్వాంటమ్ నిర్దేశకులం మనమే

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో అందుబాటులోకి తెస్తున్నాం. డిఫెన్స్, హెల్త్‌కేర్, ఎనర్జీ, ఫైనాన్స్, క్లైమేట్ మోడలింగ్‌కు అమరావతి క్వాంటమ్ వ్యాలీలో పరిశోధనలు, ఆవిష్కరణలు జరుగుతాయి. ఈరోజు క్వాంటమ్ వ్యాలీ భవనాలకే కాదు.. అంతర్జాతీయ క్వాంటమ్ విప్లవంలో భాగమయ్యేనిపుణులకూ పునాది వేసుకుంటున్నాం. ఇప్పటివరకు అంతా అమెరికాలోని సిలికాన్ వ్యాలీ గురించి మాట్లాడేవారు. ఇకపై అమరావతిలోని క్వాంటమ్ వ్యాలీ గురించి మాట్లాడుకుంటారు' అని పేర్కొన్నారుక్వాంటమ్ వ్యాలీలో భాగస్వాములైన వివిధ కంపెనీల ఏవీలను రిమోట్‌తో ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి జితేంద్రసింగ్, సీఎం చంద్రబాబు. చిత్రంలో ఎం.వి.సతీష్ (డైరెక్టర్, ఎల్‌అండ్‌టీ), హారిక్‌విన్(టీసీఎస్), ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్, మంత్రులు దుర్గేష్, లోకేశ్, అమిత్‌సింఘీ (డైరెక్టర్, ఐబీఎం), ప్రొఫెసర్ అభయ్ కరండికర్ (కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ సెక్రటరీ), కేంద్ర మంత్రి చంద్రశేఖర్, ప్రొఫెసర్ అజయ్‌కుమార్, మంత్రి నారాయణతొలి కంప్యూటర్ వచ్చేది ఈ ఏడాసాంకేతికత గొప్పదనాన్ని అందిపుచ్చుకునే ప్రధాని మనకు ఉండడం అదృష్టం. క్వాంటమ్ మిషన్ కార్యకలాపాలు ఏపీ నుంచే ప్రారంభం కావాలని కోరగానే సహకరించారు. అతి తక్కువ సమయంలోనే క్వాంటమ్ కంప్యూటర్ ఏపీలో ఏర్పాటుచేయడానికి ముందుకొచ్చిన టీసీఎస్, ఐబీఎం, ఎల్‌అండ్‌టీ సంస్థలకు ధన్యవాదాలు. ఈ ఏడాది ఏప్రిల్ 14న అంతర్జాతీయ క్వాంటమ్ డే రోజున రెండు స్వదేశీ క్వాంటమ్ కంప్యూటర్లను రిఫరెన్స్ ఫెసిలిటీగా ఎస్ఆర్ఎం యూనివర్సిటీ నుంచి ప్రారంభించబోతున్నాం. డిసెంబర్ నుంచి రాష్ట్రంలో తొలి క్వాంటమ్ కంప్యూటర్ అందుబాటులోకి తెస్తాం. 85% క్వాంటమ్ కంప్యూటింగ్ పరికరాలు ఇక్కడే తయారుచేసి అంతర్జాతీయ మార్కెట్లకూ సరఫరా చేయాలన్నదే మా ఆలోచన' అని తెలిపారుసభావేదిక వద్ద ఏర్పాటు చేసిన క్వాంటమ్ వ్యాలీ నమూనా భవనాలుఏఐ లివింగ్ ల్యాబ్ విశ్వవిద్యాలయఐఎస్‌బీ తరహాలో ఏఐ లివింగ్ ల్యాబ్ యూనివర్సిటీ ప్రారంభించాలని ఆలోచిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. 'ఏఐ, క్వాంటమ్ ఏఐలలో కోర్సులు అందించేలా అమరావతిలో యూనివర్సిటీ ఏర్పాటుచేస్తాం. ప్రజలందరికీ ఏఐ సాంకేతికత చేరాలన్నదే మా ఆలోచన. క్వాంటమ్‌తో కూడిన లాజిస్టిక్ ద్వారా వ్యయం తగ్గుతుంది.

బ్యాంకులు, ఆర్థిక సంస్థల్లో వినియోగిస్తే రిస్క్ తగ్గుతుంది. విద్యుత్తు ఉత్పత్తి రంగంలో దీని వినియోగం ద్వారా అతి తక్కువ ఖర్చుతో ఉత్పత్తి, పంపిణీ సాధ్యమవుతాయి. అమరావతి డీప్‌టెక్ ప్రయాణంలో భాగస్వాములు కావాలని పరిశ్రమలు, విద్యా రంగం, విద్యార్థులకు పిలుపునిస్తున్నా' అన్నారుకార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, విద్యార్థులఐటీని విమర్శించినోళ్ల పిల్లలు ఐటీలో స్థిరపడ్డారగతంలో ఐటీ, సెల్‌ఫోన్ల గురించి మాట్లాడితే తనను విమర్శించినవారి పిల్లలంతా ఐటీ రంగంలో అమెరికాలో స్థిరపడ్డారని చంద్రబాబు వ్యాఖ్యానించారు. 'వచ్చే 30-40 ఏళ్లలో ఆచరణలోకి వచ్చే అంశాలపైనే నేనెప్పుడూ ఆలోచిస్తా. దానికి అనుగుణంగానే ప్రణాళికలు ఉంటాయి. ఐటీపై పూర్తి అవగాహన ఉన్నందునే లోకేశ్‌కు ఆ శాఖ బాధ్యతలు అప్పగించాను. పని పట్ల నిబద్ధతకు పెట్టిందిపేరు ఐఐటీ మద్రాస్ ప్రొఫెసర్ కామకోటి. 16న అమరావతికి బిల్‌గేట్స్ వస్తున్నారు. భవిష్యత్తు అవసరాలు దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర అభివృద్ధికి సుస్థిర ప్రణాళికలతో ముందు కెళ్తున్నాం' అని చంద్రబాబు తెలిపారు2030 నాటికి 2.50 లక్షల మంది నిపుణులు అవసరక్వాంటమ్ ద్వారా చేసిన ఆవిష్కరణకు నోబెల్‌ప్రైజ్ సాధిస్తే రూ.100 కోట్ల నజరానా ఇస్తామని ప్రకటించినట్లు సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. 'యువ మేధావులు పరిశోధనలు చేయాలి. 2030 నాటికి 2.5 లక్షల మంది క్వాంటమ్ నిపుణులు అవసరమని అంచనా. దేశంలోని ఐటీ నిపుణుల్లో 35% తెలుగువాళ్లే. క్వాంటమ్ కోర్సుల్లో శిక్షణకు పిలుపునిస్తే 50వేల మంది వచ్చారు. దశలవారీగా 35 లక్షల మందికి శిక్షణ ఇప్పిస్తాం. ఐఐటీ మద్రాస్ అడ్వాన్స్ క్వాంటమ్ కోర్సులు అందించినప్పుడు దేశవ్యాప్తంగా 2.08 లక్షల మంది విద్యార్థులు రిజిస్టరైతే వారిలో సగం మంది ఆంధ్రప్రదేశ్ వారే. క్వాంటమ్ ఏఐ, సైబర్ సెక్యూరిటీలో ప్రపంచవ్యాప్తంగా 50 లక్షల మందికి శిక్షణ ఇచ్చేందుకు ఐబీఎం ముందుకొచ్చింది. అందులో 10లక్షల మంది ఏపీకి చెందిన యువత ఉండేలా ఒప్పందం చేసుకున్నాం. రాష్ట్ర భవిష్యత్తు విద్యార్థులపైనే ఆధారపడి ఉంది. మన యువత సాంకేతిక రంగంలో క్వాంటమ్ వేగంతో దూసుకెళ్తోంది. కుప్పంలో ఏడోతరగతి విద్యార్థి ఏఐతో ఆరోగ్యపరీక్షలు చేశాడు. రాష్ట్రంలోని 50 లక్షల మంది యువత ఏఐ నేర్చుకుని అద్భుతాలు సృష్టించాలి. ఏపీలో విద్యార్థులంతా ఏఐ ఆల్గరిథమ్స్‌లో శిక్షణ పొందాలి' అని సీఎం పిలుపునిచ్చారు.

# భారత్ మధ్యంతర ఒప్పందం

మొదటి పేజీ తరువాయి

లేదా పరోక్షంగా చమురు దిగుమతులను భారత్ పూర్తిగా నిలిపివేయాలని అమెరికా షరతు పెట్టింది. అమెరికా లేదా వెనిజులా నుంచి చమురు కొనుగోలు చేయవచ్చని సూచించింది. ఒకవేళ భారత్ మళ్లీ రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తే 25 శాతం అదనపు సుంకాలు యథావిధిగా విధిస్తామని స్పష్టం చేసింది. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తున్నందున, అప్పటికే అమలవుతున్న 25శాతం సాధారణ సుంకాలకు, అదనంగా మరో 25 శాతం కలిపి.. మొత్తం 50శాతం సుంకాలు అమలు చేస్తున్న సంగతి తెలిసిందేచైనా, వియత్నాంతో పోటటెక్స్‌టైల్స్, రెడిమేడ్ వస్తువులు, ప్లాస్టిక్, లెదర్, గృహాలంకరణ వస్తువులను 18శాతం ఎగమతి సుంకంతో ఎగుమతి చేయవచ్చు. కొత్త ఒప్పందంతో భారత ఎగుమతిదారులు గ్లోబల్ మార్కెట్‌లో చైనా వంటి దేశాలతో దీటుగా పోటీ పడవచ్చు. అమెరికా ప్రస్తుతం చైనాపై 35శాతం, వియత్నాం 20 శాతం ఎగుమతి సుంకాలు విధిస్తున్నది. భారత్‌పై 18 శాతం సుంకమే ఉండటంతో, చైనా, వియత్నాం కంటే భారత్ ఎక్కువ వస్తువులు ఎగుమతి చేసి.. ఆ దేశాలతో పోటీ పడే అవకాశం ఉంది. మరో ఆసియా దేశమైన జపాన్‌తోనూ పోటీ పడవచ్చు.'మేక్ ఇన్ ఇండియా'కు సరికొత్త బలం: మోదీభారత్ -అమెరికా మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందం దేశీయ తయారీ రం గాని(మేక్ ఇన్ ఇండియా)కి కొత్త ఊపిరి పోస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ ఆకాక్షించారు. భారతదే శవ్యాప్తంగా రైతులు, ఔత్సాహి క పారిశ్రామికవేత్తలు, చిన్న, మధ్య తరహా పరిశ్రమల యజమానులు, స్టార్టప్ ఆవిష్క ర్తలకు అద్భుతమైన అవకాశాలు లభిస్తా యని ఆకాంక్షించారు. అలాగే దేశ వ్యాప్తం గా యువతకు, మహిళలకు పెద్దఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారుదేశాన్ని 'వికసిత్ భారత్ 2047' వైపు అడుగులు వేయించేందుకు ఒప్పందం ఉపయోగపడుతుందని, రెండు దేశాల మధ్య పెట్టుబడులు, సాంకేతిక భాగస్వామ్యం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి వ్యక్తిగత చొరవ చూపిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారుభారత అంతర్భాగంలో పీవోకే.. అక్సాయిచిన‌పాకిస్థాన్, చైనా కళ్లలో కారంకొట్టే విధంగా అమెరికా

పోస్పరోక్షంగా తాము భారత్ పక్షాన నిలుస్తామని అగ్రరాజ్యం సంకేతాల అమెరికా భారత్ మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందం తర్వాత అమెరికన్ వాణిజ్య ప్రతినిధి కార్యాలయం (యూఎస్‌టీఆర్) శనివారం తన సోషల్‌మీడియా ఖాతాలో పాకిస్థాన్, చైనా కళ్లలో కారంకొట్టేలా సంచలన పోస్ట్ చేసింది. ఆ పోస్ట్ ద్వారా ట్యాగ్ అయిన భారత మ్యాప్‌లో అంతర్భాగంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీవోకే)తోపాటు చైనా ఆధీనంలోని అక్సాయిచిన్ ప్రాంతం ఉండటం గమనార్హం. గతంలో అమెరికా విడుదల చేసిన భారత్ మ్యాప్‌లు వివాదాస్పదంగా ఉండేవి. కాగా.. ఇప్పుడు ముఖ్యంగా పీవోకే విషయంలో పాక్ అనుకూలంగా అమెరికా వ్యవహరించేది. ఇప్పుడలా కాకుండా.. జమ్మూకశ్మీర్‌లో అంతర్భాగంగా పీవోకేను కలిపి ఉన్న మ్యాప్‌ను పోస్ట్ చేయడం భారతదేశ ప్రజలను ఆకర్షించింది.తాజా చర్య పాకిస్థాన్‌కు ఒక స్పష్టమైన హెచ్చరిక అని అంతర్జాతీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కశ్మీర్ విషయంలో తాము భారత్‌కే మద్దతు ఇస్తున్నట్లు అమెరికా సంకేతాలిచ్చిందని పేర్కొంటున్నారు. అయితే.. ఆరు నెలల నుంచి పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ కాలికి బలపం కట్టుకుని అమెరికా చుట్టూ తిరుగుతూ, ట్రంప్‌ను ప్రసన్నం చేసుకునే పనిలో ఉన్నప్పటికీ.. ఆయన్ను లెక్క చేయకుండా ట్రంప్.. భారత్‌కు అనుకూలమైన నిర్ణయాలు తీసుకోవడం గమనార్హం. ఆసియా దేశాల్లోనే అతి తక్కువ అమెరికా సుంకాల భారం భారత్‌పైనే ఉండటం విశేషం. అత్యధిక సుంకాల భారం ప్రస్తుతం వెన్న మొదలైనవి)చేనేత వస్త్రాలు, హస్తకళలు,ఇతర వ్యవసాయ ఉత్పత్తులుదిగుమతయ్యే వస్తువులఎర్ర జొన్నలు, బాదం, సోయాబిన్ ఆయిల్, ట్రీ నట్స్, వైన్స్, స్పిరిట్స్, వైద్య పరికరాలు, సౌందర్య సాధనాలజీరో సుంకం వర్తించే ఎగుమతులుటీ, కాఫీ, మసాలా దినుసులు, కొబ్బరి నూనె, వాల్‌నట్స్, పండ్లు, కూరగాయలు, జెనరిక్ మెడిసిన్, వజ్రాలు, రత్నాలు, స్మార్ట్‌ఫోన్లు, విమాన విడిభాగాలు'జీరో' సుంకం వర్తించే ఎగుమతులు టీ, కాఫీమసాలా దినుసులుకొబ్బరి నూ౦వాల్‌నట్స్‌పండ్లు, కూరగాయలజెనరిక్ మెడిసి౦వజ్రాలు, రత్నాలస్మార్ట్‌ఫోన్లువిమాన విడిభాగాలఆటో మొబైల్ స్పేర్ పార్ట్స్ '18%' సుంకం వర్తించే ఎగుమతులటెక్స్‌టైల్స్, రెడిమేడ్ వస్తువులప్లాస్టిక్, లెదర్ వస్తువులగృహాలంకరణ వస్తువులుదిగుమతయ్యే వస్తువులుఎర్ర జొన్నలు, బాదసోయాబిన్ ఆయిల్‌ట్రీ నట్స్, వైన్స్‌స్పిరిట్స్, వైద్యపరికరాలుసౌందర్య సాధనాలు ఒప్పందం వర్తించని వస్తువులడెయిరీ ఉత్పత్తులు (పాలు, పెరుగు, వెన్న, నెయ్యి మొదలైనవి)చేనేత వస్త్రాలహస్తకళలుగోధుమలు, ధాన్యం, చిరు ధాన్యాలు, ఇతర వ్యవసాయ ఉత్పత్తులు

# పై సలు మావి.. ప్రగతి మాది!

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వమని ప్రజ లకు వివరించే ప్రయత్నం చేస్తోంది. తామిచ్చే నిధులతోనే రాష్ట్రాభివృద్ధి జరుగుతోందని పేర్కొంటోంది. సేవ్ తెలంగాణ ఫర్ బీజేపీ అనే సరికొత్త నినాదంతో ఎన్నికల బరిలో తమ సత్తా ఎంతో తేల్చుకునేందుకు రాష్ట్ర నాయకత్వం ఆపసోపాలు పడుతోంది. అంతేగాక హిందూత్వ ఎజెండాను ఎప్పటిలాగే ఇప్పుడు కూడా ఈ ఎన్నికల్లో వాడు కుంటోంది. దీనిప్రభావం ఉత్తర తెలంగాణ ఫలితాలపై ఎక్కువగానే చూపిస్తుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.యాభై శాతానికి పైగా స్థానాలే లక్ష్యంగాఏడుకార్పొరేషన్‌లు, 116 మున్సిపాలిటీల్లో 2996 వార్డుల్లో యాభై శాతానికిపైగా స్థానాలను టార్గెట్‌గా పెట్టుకుని బీజేపీ బరిలోకి దిగింది. ఆ దిశగా ఎంపీలు, ఎమ్మె ల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర నాయకులు, ఇన్‌చార్జ్‌లకు బాధ్యతలను అప్పగించింది. గతం లో ఎన్నడూ లేనంతగా ఈ ఎన్నికలను బీజేపీ సీరియస్‌గా తీసుకుంది. ఈ ఎన్నికల ఫలితాలే తర్వాత జరిగే జీహెచ్‌ఎంసీ ఎన్నికలపై, ఆ తర్వాత జరిగే అసెంబ్లీ ఫలితాలపై పడతాయి. అందుకే వీలైనంత ఎక్కువ స్థానాలను గెలవాలని బీజేపీ రాష్ట్ర నాయకత్వం భావిస్తోంది. ఇందుకు ప్రధాన ప్రచార అస్త్రాలను పదునుపెట్టింది. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే ప్రయత్నం చేస్తోందిఆరు గ్యారెంటీలు.. జాబ్ క్యాలెండర్‌పై ఫోకస్‌కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హ్యా మీలతోపాటు వీటిలో ఇప్పటి వరకు ఎన్ని గ్యారెంటీలు, హామీలు అమలు చేసింది? ఇం కెప్పుడు చేస్తారో నిలదీసే ప్రయత్నం చేస్తోం ది. ఉద్యోగ నోటిఫికేషన్లు, జాబ్ క్యాలెండర్, ఉద్యోగులకు ఇంకోవైపు రాష్ట్ర ప్రభుత్వం నడిచేదే కేంద్ర ప్రభుత్వ నిధులపైన అని ప్రజలకు వివరించే ప్రయత్నం చేస్తోందిరాష్ట్రానికి ఇప్పటి వరకు ఎన్ని నిధులు ఇచ్చిందో ప్రజలకు అర్థమయ్యేలా ఆ పార్టీ నేతలు వివరిస్తున్నారు. దీనికోసం తమ పార్టీ కేంద్ర మంత్రులు, జాతీయ నాయకులు, సీఎంలను రాష్ట్రానికి తీసుకొచ్చి వారితో చెప్పిస్తున్నారు. తాజాగా కేంద్ర బడ్జెట్‌లో కేటాయించిన ప్రాజెక్టులు, నిధులు, గ్రామ పంచాయితీలకు విడుదల చేసిన నిధు లు, జాతీయ రహదారులు, రైల్వే స్టేషన్ల ఆధునీకరణ, స్పీడ్ రైళ్లు, స్మార్ట్ సిటీస్, అమృ త్ తదితర పథకాల కింద ఇచ్చే నిధులను ప్రజలకు వివరించే ప్రయత్నం చేస్తోంది

Print to PDF without this message by purchasing novaPDF (http://www.novapdf.com/)

8, 9, వార్డులో కాంగ్రెస్ పార్టీ

# అభ్యర్థుల గెలుపు కోసం ఇంటింటా



కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి, ఫిబ్రవరి. 07, తరంగాలు:కాంగ్రెస్ పార్టీ విధి విధానాలను సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి రాబోయే కేసముద్రం మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచి చేతి గుర్తుపై ఓటు వేసి 8వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి కనుకుల సుభద్ర రాంబాబు, మరియు 9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి వేముల భారతి, శ్రీనివాస్ రెడ్డి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో ఘన విజయం అందించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకున్న వీరు త్రాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలేపల్లి నెహ్రూ రెడ్డి,మున్సిపాలిటీ లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 8వ వార్డ్ కౌన్సిలర్ కనుకుల సుభద్ర రాంబాబు మరియు 9వ వార్డు కౌన్సిలర్ వేముల భారతి శ్రీనివాస్ రెడ్డి, గడపగడప గడప గడప ఇంటింటి విస్తృత ప్రచారంలో పాల్గొన్న మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు ఎదళ్ళ యాదవ రెడ్డి, ఈ సందర్భంగా యాదవ రెడ్డి వార్డుల వరిధిలోని ప్రతి ఇంటింటిని సందర్శిస్తూ ప్రజలను ఆత్మీయంగామాజీ జడ్పీటీసీ హెచ్ వెంకటేశ్వర్లు, నెల్లికుదురు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,వేం శ్రీనివాస్ రెడ్డి, పెరుమాండ్ల జగన్ బాబు, తోట వెంకన్న, పొలపెల్లి చిన్న రెడ్డి, లేఖల సతీ రెడ్డి, గుండు లచ్చి నారాయణ, కలిపాక బాబు కొత్త శ్రీను, ఉల్లి వెంకటేశ్వర్లు, ఆరెందుల శ్రీనివాస చారి, పందుల సారయ్య, కొల్లూరు వెంకట యాదవ్, పొలపెల్లి సంజీవ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నేతలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సింగపురం ఇందిరాని కలిసిన నాయకులు



జఫర్గడ్ ప్రతినిధి, ఫిబ్రవరి 7,(తరంగాలు): స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం చెల్పూరు మండల ముఖ్య నాయకులు ఇంచార్జీ సింగపురం ఇందిరాని హైదరాబాద్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వెంకటేశ్వరపల్లె గ్రామ శాఖ అధ్యక్షులు బట్టమేకల శివరాజ్-జ్యోతి వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఇందిరాని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం నియోజకవర్గంలో జరిగే రాజకీయ పరిణామాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జనగాం జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ జీడి కొర్నెల్ చిల్పూర్ మండలం ఓబిసి సెల్ అధ్యక్షుడు కలకొల్లు బాలరాజు చిల్పూర్ మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ శాగంటి మణి జనగామ జిల్లా బీసీ సెల్ నాయకులు తాటికొండ సంపత్ యాదవ్ పాల్గొన్నారు.

# కేసీఆర్, రేవంత్.. రాహుకేతువులు

మంచిర్యాల, కాగజ్‌నగర్‌లో బీజేపీ తరపున ఎన్నికల ప్రచారం

మంచిర్యాల/కాగజ్‌నగర్, ఫిబ్రవరి 7 : మాజీ సీఎం కేసీఆర్, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డిలు రాహు, కేతువులు అని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ విమర్శించారు. తెలంగాణ -నేటికీ దోపిడీకి గురవుతున్నదని వ్యాఖ్యానించారు. శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రం, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో బీజేపీ అభ్యర్థుల తరపున బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావుతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం చేశా రఈ సందర్భంగా దేవేంద్ర ఫడ్నవీస్ మాట్లాడుతూ.. రాష్ట్ర విభజన సమయంలో తెలం గాణకు మిగులు బడ్జెట్ ఉండేదని, అప్పుల పాలయ్యే పరిస్థితిని తీసుకొచ్చిన ఘనత బీఆర్‌ఎస్ పాలకులకే దక్కుతుందన్నారు. తెలంగా ణలో పరివర్తన జరుగుతుందని ప్రజలు ఆశించారని, కానీ ఆ ఆశలు నెరవేరలేదని వ్యాఖ్యా నించారు. ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పటికీ రేవంత్‌రెడ్డి పాలనలోనూ రాష్ట్రం లో దోపిడీ కొనసాగుతూనే ఉన్నదన్నారుబీజేపీ అధికారంలోకి జరుగుతుందని జోస్యం చెప్పా రు. రాష్ట్రంలో కాంగ్రెస్ అసమర్థ పాలనకు మున్సిపల్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. గత 60 ఏళ్లలో జరగని అభివృద్ధిని ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజే పీ ప్రభుత్వం 15 ఏళ్లలో సాధించిందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉద్యోగులకు అందాల్సిన బెని ఫిట్స్ సకాలంలో అందుతున్నాయని తెలిపారు.

# ఎనిమిదేండ్లు మేమే

మొదటి పేజీ తరువాయి

పనికిరాకపోతే ఏం చేయాలి?.. మోదీని చూసి ఓటేస్తే పరిస్థితి ఇంతేనని రేవంత్‌రెడ్డి అన్నా రు. అధికారంలో ఉన్నప్పుడు మీరు సమస్య లు పరిష్కరించి ఉంటే ఇప్పుడు తాండూ ర్‌లో, పరిగిలో, వికారాబాద్‌లో, కొడంగల్‌లో మీరు అడగకుండానే ప్రజలు ఓటేసే వారని, ఇంటింటికి తిరిగి మీరు వంగి దండాలు పెట్టాల్సిన పరిస్థితి బీజేపీకి, బీఆర్‌ఎస్‌కు దాపురించేది కాదని చెప్పారు.బీజేపీ గెలిస్తే మోదీ వచ్చి మన సమస్యల్ని పరిష్కరిస్తా డా? పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రశేఖర్‌రావు, మున్సిపల్ మంత్రిగా ఉన్న కేటీఆ ర్ ఏనాడైనా మన జిల్లాలోని మున్సిపాలిటీలను చూశారా అని ఆయన ప్రశ్నించారు. గత ప్రభుత్వానికి వికారాబాద్ జిల్లా ప్రజల ఓట్లు కావాల్సి వచ్చిందే తప్ప సమస్యలు పట్టలేదని అన్నారు. 2009 ఎన్నికల సందర్భంగా స్వర్గీయ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు గోదావరి జిల్లా లు తెచ్చేందుకు హామీ ఇచ్చి కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు తెలిపారు.ఇందులో భాగంగానే చేవెళ్ల ప్రాణహిత ప్రాజెక్టును చేపట్టి శిలాఫలకం వేసినట్లు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన పనులను ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత చంద్రశేఖరరావు మరుగున పడేసినట్లు ఆరోపించారు. చేవెళ్ల ప్రాణహిత ప్రాజెక్టును సుమారు 38వేల కోట్ల రూపాయలతో పూర్తిచేసి 14 లక్షల ఎకరాలకు నీటిని అందించే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ప్రారంభించిందని అన్నాంచంద్రశేఖర్‌రావు కుట్రలో భాగంగానే ఈ ప్రాజెక్టు ఆగిపోయిందని, వారికి లాభం జరిగే విధంగా కొండపోచమ్మ తల్లి, మల్లన్నసాగర్ వంటి ప్రాజెక్టులు మెదక్ జిల్లాలో కట్టుకున్నట్లు ముఖ్యమంత్రి ఆరోపించారు. ప్రాణహిత ప్రాజెక్టును పడావు వేసిన పాపం కేసీఆర్‌దేనని విమర్శించారు. 3,000 టీఎంసీల నీరు వృ ధాగా గోదావరిలో కలిసిపోతుందని స్వ యంగా కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా చెప్పారని, 3,000 టీఎంసీలు వృధాగా పోతుంటే కనీసం 300 టీఎంసీలను రంగారెడ్డి జిల్లాకు తెచ్చింటే మూడు లక్షల ఎకరాల్లో పంట పండేది కదా అని సీఎం అన్నారుఉమ్మడి రంగారెడ్డి జి ల్లా ప్రజలు ఏం పాపం చేశారని, నేడు మహేశ్వరం, మేడ్చల్, వికారాబాద్ జిల్లా ప్రజలు తాగునీటికి, సాగునీటికి అల్లాడుతున్నారని ప్రశ్నించారు. సమైక్యవాదులు మంజూరుచేసిన ప్రాజెక్టును తెలంగాణ ఉద్యమకారు డినని చెప్పుకుంటున్న చంద్రశేఖరరావు ఎందుకు రద్దు చేశారో చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.10 సంవత్సరాలపాటు అధికారంలో ఉండి ఆస్తులు సంపాదించుకున్న మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి.. 2018లో అభివృద్ధి కోసం పార్టీ మారినట్లు చెప్పారని, అదే నిజమైతే చేవెళ్ల ప్రాణహిత ప్రాజెక్టును పూర్తిచేసేందుకు ఎందుకు నిధులు తీసుకురాలేదో రంగారెడ్డి జిల్లా ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. సబితా ఇంద్రారెడ్డి జిల్లా ప్రజలకు చేసిన ద్రోహానికి ఇప్పుడు ప్రజలను కలిసే అర్హత లేదన్నారుచంద్రశేఖరరావు ఎప్పటికీ పరాయి వాడేనని, రోజమ్మ పెట్టిన రొయ్యల పులుసు తిని రాయలసీమను రతనాలసీమ చేస్తానని చెప్పాడని.. గోదావరి జలాలు మాత్రం రంగారెడ్డికి తెస్తానని చెప్పలేకపోవడం దురదృష్టకరమని రేవంత్‌రెడ్డి అన్నారు. మేం అభివృద్ధి చేస్తుం టే కేటీఆర్, హరీశ్‌రావులు మారీచుడు, సు భాహుల్ల అడ్డుకుంటున్నారని మడ్డిపడ్డారురోడ్ల రూపురేఖలు మారుస్తాం..ఎన్ని కోట్ల నిధులు కావాలంటే అన్ని నిధులను వెచ్చించి రోడ్ల నిర్మాణాల పనులను చేపడతామన్నారు. మూసి ప్రక్షాళన చేసేందుకు ప్రభుత్వం ముందుకు వస్తే దానిని కొందరు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. రైతు భరోసాలో భాగంగా రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని ముఖ్యమంత్రి తెలిపారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించే దిశగా 70 వేల ఉద్యో గాలు కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు.9 వేల కోట్ల రూపాయలను మహి ళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు. ఇండ్లు లేని పేదలకు ఇళ్ల నిర్మాణాలు చేపట్టి వారికి ఆత్మగౌరవాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజాప్రభుత్వం వచ్చిన తర్వాత వేల కుటుంబాలకు రేషన్ కార్డులను ఇచ్చి అరులైన ప్రతి కుటుంబానికి సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని సీఎం తెలిపారఈ సందర్భంగా జిల్లా లోని 6,650 స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరా మహిళా శక్తి 567.69 కోట్ల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో శాసనసభ సభాపతి గ డ్డం ప్రసాద్‌కుమార్, జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, శాసన మండలి చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి, శాసనసభ్యులు టీ రా మ్మోహన్‌రెడ్డి, బియ్యని మనోహర్‌రెడ్డి, కాలే యాదయ్య, ప్రకాష్ గౌడ్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కాల్వ సుజాత, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారత్వరలో లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టును పూర్తిచేసి పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. కేసీఆర్ నిర్లక్ష్యం చేసిన చేవెళ్ల ప్రాణహిత ప్రాజెక్టును సైతం ప్రారంభిస్తామని తెలిపారు. అందుకు సంబంధించిన పనులు చకచగా జరుగుతున్నాయన్నారు. కాగ్నా నదిపై ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తిచేసి తాండూర్ ప్రాంత ప్రజలకు నీటి సౌకర్యాన్ని కల్పిస్తానని చెప్పారు.జిల్లా సరిహద్దు నుంచి ఆర్‌ఆర్‌ఆర్ : ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబపరిగి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఇటీవలే రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. అదేవిధంగా పరిగి నియోజకవర్గానికి సమీపం నుంచి రీజినల్ రింగ్ రోడ్డును కూడా త్వరలో పూర్తి చేయనున్నట్లు చెప్పారు. కోర్టు కేసులను ఛేదించి ఇటీవలే హైవే పనులు ప్రారంభించడమే ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారుఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఉండటం అభివృద్ధికి మరేంతో తోడ్పడుతుందన్నారు. కేంద్రంలో బీజేపీ 12 సంవత్సరాలుగా అధికారంలో ఉందని, రాష్ట్రంలో బీఆర్‌ఎస్ 10 సంవత్సరాలుగా అధికారం చలాయించిందని ఈ రెండు ప్రభుత్వాల వల్ల ఎవరికైనా మేలు జరిగిందా అనే విషయాన్ని ఆ పార్టీ నాయకులు చెప్పాలన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో అధిక సీట్లు సాధించాలని ఉద్దేశంతో బీఆర్‌ఎస్, బీజేపీ చీకటి ఒప్పందం చేసుకున్నట్లు మంత్రి ఆరోపించారు. ఆ పార్టీలు ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు కాంగ్రెస్ పార్టీ వెంటే ఉంటారని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో అధిక సీట్లను ఇవ్వాలని ఓటర్లను కోరారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం వికారాబాద్ జిల్లాకు సాగునీరు రాకుండా చేసిందని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.

# గిగ్ వర్కర్ల సమ్మె

న్యూఢిల్లీ/హైదరాబాద్, ఫిబ్రవరి 7: ఓలా, ఊబర్, ర్యాపిడో తదితర ప్లాట్‌ఫామ్‌లలో పనిచేస్తున్న బైకులు, ఆటోలు, క్యాబ్ డ్రైవర్లకు కనీస చార్జీలు, మెరుగైన పని పరిస్థితులు కల్పించాలని, ప్రైవేటు వాహనాలను వాణిజ్య అవసరాలకు వాడడాన్ని నిరో ధించాలని గిగ్‌కార్మికులు, యూనియన్ల నేతలు డిమాండ్ చేశారు. తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్ఫామ్ వర్కర్స్ యూనియన్ (టీజీపీడబ్ల్యూయూ), ఇతర జాతీయ కార్మిక సంఘా లతో కలిసి శనివారం దేశవ్యాప్తంగా సమ్మె చేశాయిడ్రైవర్లు తమ రైడ్-హెయిలింగ్ యాప్‌లను 'ఆల్ ఇండియా బ్రేక్డౌన్' చేశారు. దీంతో దీన్ని ప్రభావం ఓలా, ఉబెర్, ర్యాపిడో సేవలపై అధికంగా ఆధారపడిన ఢిల్లీ, ముంబై, బెంగళూరు, హైదరాబాద్ వంటి ప్రధాన నగరాలపై కన్పించింది. సమ్మె ఆరు గంటల పాటు కొనసాగిందని, ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిరసన చేశామని యూనియన్ల నేతలు పేర్కొన్నారు. అనేక కార్మిక సం ఘాలు కనీస బేస్ ఛార్జీని డిమాండ్ చేశాయి. కేంద్ర రవాణా మంత్రి నితిన్ గడ్కరీకి రాసిన లేఖలో, దేశవ్యాప్తంగా యాప్ ఆధారిత రవా ణా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశాయి

ఓలా, ఉబర్, రాపిడో, పోర్టర్ ఆటోలు, క్యాబ్ లు, బైక్ టాక్సీలను నిర్వహించే ఇతర అగ్రిగేటర్ ప్లాట్‌ఫామ్‌లలో పనిచేసే రైడర్ల కోసం ప్రభుత్వం నిర్ణయించిన ఛార్జీల వ్యవస్థలు లేనందున, కంపెనీలు స్వయంగా ఛార్జీలను నిర్ణయిస్తున్నాయని, దీంతో కార్మికులు దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశాయిమోటారు వాహన అగ్రిగేటర్ మార్గదర్శకాలు, 2025 ప్రకారం కనీస బేస్ ఛార్జీలను తెలియజేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫల మయ్యాయని యూనియన్లు ఆగ్రహించాయి. ఆ మార్గదర్శకాలను పట్టించుకోకుండా అగ్రిగేటర్ కంపెనీలు ఏకపక్షంగా ఛార్జీలను నిర్ణయి స్తూనే ఉన్నాయని, కార్మికులను అస్థిరమైన పరిస్థితుల్లోకి నెట్టివేస్తున్నాయని, తగ్గుతున్న ఆదాయాల కోసం కార్మికులు ఎక్కువ గంటలు పనిచేసేలా బలవంతం చేస్తున్నాయని యూనియన్ల నేతలు ఆరోపించారుటీజీపీడబ్ల్యూయూ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ యాప్-బేస్డ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ (ఐఎఫ్ఏటీ) సహ వ్యవస్థాపకుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి షేక్ సలావుద్దీన్ మాట్లాడుతూ, ప్రభుత్వం నోటిఫై చేసిన బేస్ ఛార్జీలు లేకపోవడం వల్ల ప్లాట్‌ఫామ్ కంపెనీలు ధరలను ఏకపక్షంగా తగ్గించి, వాటి నష్టాలను కార్మికుల నుంచి పిండుకునేలా చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారరాహుల్ గాంధీని కలిసిన గిగ్ కార్మికుల బృందఓలా, ఉబెర్, ర్యాపిడో రవాణా, డెలివరీ గిగ్ కార్మికుల ప్రతినిధి బృందం లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని కలిశారు. కేంద్రం నుంచి చట్టం అవసరమని, ఈ చట్టాన్ని తీసుకొచ్చి, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అమలు చేయడంపై చర్చించామని టీజీపీడబ్ల్యూయూ, ఐఎఫ్ఏటీ అధ్యక్షుడు షేక్ సలావు ద్దీన్ తెలిపారు. అరగంట పాటు జరిగిన సమావేశంలో గిగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమ స్యలను ప్రతినిధి బృందం వివరించిందని ఆయన పేర్కొన్నారప్రభుత్వం తమ మాట వినకపోతే, తమ డిమాండ్లు నెరవేరకపోతే మార్చి 22, 23 తేదీల్లో పెద్ద దేశవ్యాప్తంగా నిరసన చేపడతామని జాతీయ డ్రైవర్ మోర్చా సమితి హెచ్చరించింది. 'దేశంలోని దాదాపు 6,300 సంస్థలు ఈ సమ్మెలో పాల్గొన్నాయని నేషనల్ డ్రైవర్ మోర్చా సమితికి చెందిన ఒకరు తెలిపారు. ఈ సమ్మెలో రాష్ట్రీయ డ్రైవర్ సంయుక్త మోర్చా సమితి, ఆల్ ఢిల్లీ ఆటో టాక్సీ కాంగ్రెస్ యూనియన్ బ్యానర్ కింద అనేక టాక్సీ డ్రైవర్ల సంఘాలు, టీజీపీడబ్ల్యూ యూ, ఐఎఫ్ఏటీ యూనియన్లు నిరసనలో పాల్గొన్నాయి.

నాంపల్లి ఫోరెన్సిక్ ల్యాబ్‌లో అగ్నిప్రమాదం

హైదరాబాద్, సిటీ బ్యూరో ఫిబ్రవరి 07 (విజయక్రాంతి): రాష్ట్రంలో సంచలనం సృష్టించిన అనేక కేసుల గుట్టు విప్పే కీలక ఆధారాలకు నిలయమైన నాంపల్లిలోని తెలంగాణ స్టేట్ ఫోరెన్సిక్ సైన్స్ లాబరేటరీలో శనివారం భారీ అగ్నిప్రమాదం సంభ వించింది. ఈ ప్రమాదంలో నేర పరిశోధనకు సంబంధించిన అత్యంత కీలకమైన డిజి టల్ సాక్ష్యాలు, హార్డ్ డిస్కులు, పెన్ డ్రైవ్‌లు, పలు రికార్డులు కాలి బూడిదయ్యాయి.ము ఖ్యంగా హైప్రొఫైల్ కేసుల డేటా నిక్షిప్తమై ఉన్న కంప్యూటర్ ల్యాబ్ విభాగమే మంటలకు ఆహుతి కావడం ఇప్పుడు రాష్ట్రవ్యా ప్తంగా చర్చనీయాంశంగా మారిం ది. పోలీసుల కథనం ప్రకారం.. శనివారం ఉదయం 10 గంటల సమయంలో ఎఫ్ఎస్ఎల్ భవనంలోని మొదటి అంతస్తులో ఉన్న కంప్యూ టర్ విభాగానికి మంటలు అంటుకున్నాయి.దట్టమైన పొగ భవనం మొత్తాన్ని కమ్మేయడంతో లోపల ఉన్న సిబ్బంది ప్రాణభ యంతో బయటకు పరుగులు తీశారు. మం టలను ఆర్పే క్రమంలో కృష్ణ అనే వార్డు బాయ్ పొగ కారణంగా ఊపిరాడక స్పృహతప్పి పడిపోయాడు. వెంటనే అతడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారుప్రమాదంపై అనుమానాలెన్నోప్రమాదం జరిగిన ప్రాంతంలోనే వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న సెల్‌ఫోన్లు, హార్డ్ డిస్కులు, కంప్యూటర్లను భద్రపరుస్తారు. రాష్ట్రంలో తీవ్ర దుమారం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసు, గతంలోని ఓటుకు నోటు వ్యవహారం వంటి కీలక కేసుల విశ్లేషణ ఇక్కడే జరుగుతోంది. ముఖ్యంగా తొమ్మిది రోజుల క్రితం చర్లపల్లి వద్ద పిల్లలతో సహా ఆత్మహత్య చేసుకున్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ విజయారెడ్డి కేసులో ఈ ప్రమా దం కీలక మలుపుగా మారిందిఆమె మర ణం వెనుక ఉన్న మిస్టరీని ఛేదించేందుకు పోలీసులు పంపిన మొబైల్ ఫోన్, ల్యాప్‌టాప్ డేటాఇప్పుడు ఏమైందనేది ఉత్కంఠ గా మారింది. ఆ డేటా విశ్లేషణ పూర్తికాకముందే మంటలు చెలరేగడం వెనుక ఏదైనా బలమైన కారణం ఉందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఈ ప్రమాదం లో ఆయా కేసులకు సంబంధించిన డిజిటల్ డేటా ఏ మేరకు సురక్షితంగా ఉందన్న దాని పై సర్వత్ర ఉత్కంఠ నెలకొంది. కీలక ఆధారాలను రూపుమాపేందుకే ఈ ప్రమాదం జరిగిందా.. లేక ప్రమాదవశాత్తు జరిగిందా.. అన్న కోణంలోనూ అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణం : ఫైర్ ఓప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమని గుర్తించినట్టు ఫైర్ డీజీ విక్రమ్ సింగ్ తెలిపారు. ఘటన స్థలాన్ని పరిశీలించిన అనం తరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఫోరెన్సిక్ ల్యాబ్ భవనం పురాతనమైనదని, 1980వ సంవత్సరంలో నిర్మించారని పేర్కొన్నారు. చివరి గదిలో ఉన్న స్విచ్ బోర్డ్ వద్ద షార్ట్ సర్క్యూట్ అయినట్టు తెలిపారు. అక్కడ నుంచి మంటలు వ్యాపించాయన్నారుఫైర్ సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పేశారని తెలిపారు. హైదరాబాద్ లోని అన్ని ప్రభుత్వ భవనాలను, రెసిడెన్షియల్, కమర్షియల్ కార్యాలయాలను తనిఖీ చేస్తామని చెప్పారు. ఎండాకాలం వస్తున్న నేపథ్యంలో అగ్నిప్రమాదాలు సంభవించే అవకాశం ఉంటుందని కాబట్టి అప్రమత్తంగా ఉన్నామని చెప్పారురెండు గంటలు.. ఐదు ఫైరింజన్లతో.సమాచారం అందుకున్న వెంటనే ఖైరతాబాద్ డీసీపీ శిల్పవల్లి, అగ్నిమాపక రెండో అంతస్తులో ఉండే కెమికల్ ల్యాబ్‌కు మంట లు వ్యాపించకుండా జాగ్రత్త పడటంతో పెను ప్రమాదం తప్పినట్లయిందిప్రమాద తీవ్రతపై డీసీపీ శిల్పవల్లి మాట్లాడుతూ.. షార్ట్ సర్క్యూట్ వల్లే ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా భావిస్తున్నామని, క్లూస్ టీమ్ ద్వారా నష్టాన్ని అంచనా వేస్తున్నామని తెలిపారు.

Print to PDF without this message by purchasing novaPDF (http://www.novapdf.com/)

# జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక

జఫర్ గడ్ ప్రతినిధి, ఫిబ్రవరి 7,(తరంగాలు): 5,6 లలో స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గస్థాయి సీఎం కప్ పోటీలు బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జఫర్గడ్ మండలం నుండి వాలీబాల్ మెన్ ప్రథమ స్థానం బాలికల విభాగంలో కబడ్డీ ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు.వాలీబాల్ కబడ్డీ కోకో అథ్లెటిక్స్ వివిధ క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించగా జఫర్గడ్ మండలం నుండి జనగామ జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థుల వివరాలుకబడ్డీ క్రీడలో 10 మంది బాలబాలికలు, వాలీబాల్ క్రీడలో 11 మంది బాలబాలికలు, కోకో క్రీడలో 5 మంది, ఇండోర్ క్రీడల్లో నలుగురు అథ్లెటిక్స్ విభాగంలో ఐదుగురు అదేవిధంగా ఓపెన్ టు ఆల్ షార్ట్ పుట్ విభాగంలో జఫర్గడ్ మండలంలోని హిమ్మత్ నగర్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ వంశీకృష్ణ ప్రథమ స్థానం కూనూరు ఉన్నత పాఠశాల యోగ మరియు వాలీబాల్ కోచ్ చందా సాంబరాజు ద్వితీయ స్థానాలకు ఎంపికైనారు. ఎంపికైన క్రీడాకారులు మెడల్స్ మరియు ట్రోఫీలను ఘన్పూర్ ఆర్డిఓ వెంకన్న మరియు ఎంపీడీవో ల చేతుల మీదుగా అందుకున్నారు..కాగా మొత్తం 36 మంది క్రీడాకారులు నియోజకవర్గ జట్లకు ఎంపికై జనగామ జిల్లా స్థాయి సీఎం కప్ లో పాల్గొనబోతున్నట్లు జఫర్గడ్ మండల క్రీడా కార్యదర్శి మరియు కూనూరు ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఆకుల సాయికుమార్ తెలిపారుఇట్టి సందర్భాన్ని పురస్కరించుకొని జఫర్గడ్ మండలము నుండి స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గానికి ఎంపికై జనగామ జిల్లా సీఎం కప్ లో పాల్గొనుటకు ఎంపికైన క్రీడాకారులను వ్యాయామ దర్శకులను వ్యాయామ ఉపాధ్యాయులను ఎంపీడీవో సుమన్ అభినందించారు.



# సాంస్కృతిక సారథులు యువకులు

### కేయూ ప్రొఫెసర్ స్వర్ణలత



వరంగల్ ప్రతినిధి, ఫిబ్రవరి 07,తరంగాలు : జానపద సాహిత్య సాంస్కృతిక కళలను భవిష్యత్ తరాలకు అందించే సాంస్కృతిక వారధులు యువకులేనని కాకతీయ యూనివర్సిటీ సమాజ శాస్త్ర ప్రొఫెసర్ స్వర్ణలత పిలుపునిచ్చారు. యువజన వ్యవహారాల శాఖ కేంద్ర ప్రభుత్వంమేరా యువ భారత్ డిపార్ట్మెంట్ వరంగల్ ఆధ్వర్యంలో హనుమకొండలోని బాలసముద్రంలో గల యూత్ హాస్టల్లో ఐదు రోజుల పాటు కేరళ రాష్ట్రానికి చెందిన యువత యువకులతో యువజన సమ్మేళన కార్యక్రమం గత మూడు రోజుల నుండి జరుగుతుంది. మూడవరోజు కార్యక్రమంలో భాగంగా కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మరియు సైన్ కళాశాల (కిట్స్) లో కల్చరల్ ఫెస్ట్ కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ మరియు కేరళ రాష్ట్రానికి చెందిన జానపద సాంస్కృతిక కళలను ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో కేరళ రాష్ట్రం నుంచి 37 మంది యువతి, యువకులు కేరళ సాంస్కృతిక కళలను ప్రదర్శించగా, కిట్స్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తెలంగాణ కళలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి మీరా యువభారత్ డిప్యూటీ డైరెక్టర్ అన్వే చింతల అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాకతీయ యూనివర్సిటీ సమాజ శాస్త్ర ప్రొఫెసర్ స్వర్ణలత హాజరై మాట్లాడుతూ ఇలాంటి అంతర్ రాష్ట్ర యువజన సమ్మేళన కార్యక్రమాల ద్వారా ఒక రాష్ట్రంలోని సంస్కృతి సంప్రదాయాలు మరియు ఆహారపు అలవాట్లు, కట్టుబాట్లు లాంటి అనెక విషయాలు మరోక రాష్ట్రానికి చాలా బాగా అర్థం అవుతాయి అని, ఒక రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయాలను మరొక రాష్ట్రం గౌరవించవలసిన అవసరం ఉందని, దీనివల్ల జాతీయ సమైక్యత, సోదర భావం, భిన్నత్వంలో ఏకత్వం లాంటి విషయాలు యువతకు అలవాడతాయని చెప్పారు. కిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ రెడ్డి, స్టూడెంట్ అఫైర్స్ డిన్ డాక్టర్.కే. శ్రీధర్, ఏన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అఫిసర్ డాక్టర్. సతిష్ చంద్ర, మై భారత్ ఏపిఏ బానోత్ దేవి లాల్, మై భారత్ వాలంటీర్లు నవిన్ యాదవ్ , సురేష్ మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం కేరళ బృందం కొత్తవాడలోని జరీ వస్త్రాల తయారీ విధానాన్ని తెలుసుకొని , చారిత్రక నగరమైన ఓరుగల్లు కోటను సందర్శించి, అక్కడనుండి రంగసాయిపేట లోని వారాహి హోం ఫుడ్ లో పిండి వంటల తయారీ విధానాన్ని తెలుసుకొన్నారు.

# వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్






హనుమకొండ ప్రతినిధి,7 ఫిబ్రవరి, తరంగాలు: రానున్న వేసవి కాలంలో జిల్లాలోని అన్ని గ్రామాలలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు.శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని గ్రామాల్లో వేసవి కాలంలో తాగునీటి సరఫరాకు సంబంధించి మిషన్ భగీరథ అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలతో కలెక్టర్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ గాయత్రి, ఈఈ రామాంజనేయులు, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్లతో కలిసి వేసవిలో తాగునీటి సరఫరాకు సంబంధించి రూపొందించాల్సిన యాక్షన్ ప్లాన్పై సమీక్ష నిర్వహించారు. గత సంవత్సరంలో తాగునీటి సమస్యలు ఎదురైన గ్రామాలు, వాటికి తీసుకున్న పునరుద్ధరణ చర్యలు, జిల్లాకు అవసరమైన నీటి సామర్థ్యం, నీటి వనరుల స్థితిగతులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ, తాగునీటి సరఫరాకు సంబంధించిన అన్ని అంశాలపై సమగ్ర నివేదికను మిషన్ భగీరథ ఈఈలు,జిల్లా పంచాయతీ అధికారి త్వరితగతిన అందజేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎంపీవోలు ప్రతి ఇంటికి తాగునీరు అందుతున్నదా లేదా అన్నది క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్లు, రెండు పడక గదుల ఇళ్లు, వలస కార్మికులు నివసిస్తున్న కాలనీలు సహా అన్ని నివాస ప్రాంతాలకు తాగునీటి సరఫరా జరగేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా మిషన్ భగీరథ, పంచాయతీ శాఖలు సమన్వయంతో పని చేయాలని స్పష్టం చేశారు.గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని ఈ ప్రక్రియలో భాగస్వాములను చేయాలని ఎంపీడీవోలు, ఎంపీవోలను ఆదేశించారు. ప్రతి గ్రామపంచాయతీలో తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వహణకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి, వాటి ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉండేలా చూడాలని సూచించారు.జిల్లాలోని గ్రామపంచాయతీలలో తాగునీటి సరఫరాకు సంబంధించి ఏ చిన్న సమస్య ఉన్నా వెంటనే స్పందించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, డిఆర్డివో మేన శ్రీను, ఎంపీడీవోలు, ఎంపీవోలు, మిషన్ భగీరథ డిఈలు, ఏఈలు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు

# అక్రిడిటేషన్ కార్డుల జారీకి ఆన్లైన్ దరఖాస్తుల ఆహ్వానం

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శార-ఈ నెల 9 నుండి ఆన్లైన్ లో దరఖాస్తులు

వరంగల్ ప్రతినిధి, 7 ఫిబ్రవరి, తరంగాలు: సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో 2026--28 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి గడువు ఫిబ్రవరి 28తో ముగియనున్నందున అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు.జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను (ఒరిజినల్) జిల్లా పౌరసంబంధాల అధికారి నకు సమర్పించాలన్నారు.యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు మాత్రమే సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ {Uhttp://ipr.telangana.gov.ఱఅ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.జిల్లా స్థాయిలో ఆన్ లైన్ దరఖాస్తులను ఫిబ్రవరి 9 నుండి సమర్పించాలని, అర్హులైన జర్నలిస్టులు జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రతి ఒక్కరూ శ్రమదానంలో పాల్గొనాలి

హన్మకొండ ప్రతినిధి, 07 ఫిబ్రవరి, తరంగాలు:

ప్రతి ఒక్కరూ శ్రమదానంలో చురుకుగా పాల్గొని తమ చుట్టుపక్కల ఉన్న పరిసరాల పరిశుభ్రతకు బాధ్యత వహించాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్పాయ్ అన్నారు.శనివారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్లో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు నిర్వహిస్తున్న మేరా యువ భారత్ కార్యక్రమంలో భాగంగా అంతర్ రాష్ట్ర యువజన సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్పాయ్ యువతి--యువకులతో కలిసి పబ్లిక్ గార్డెన్ పరిసరాలలో శ్రమదానంలో పాల్గొని, పరిసరాలను శుభ్రం చేశారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిస్తూ, వరంగల్ను ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. శుభ్రమైన పరిసరాలు ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మేరా యువ భారత్



కోఆర్డినేటర్ అన్వేష్, సిఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, జీడబ్ల్యూఎంసీ అధికారులు, ఇతర శాఖల అధికారులు, పెద్ద సంఖ్యలో యువతి--యువకులు పాల్గొన్నారు.

# కర్తాల్ జెడ్పిటిసి దశరథ్ నాయక్ ఇంటింటిప్రచారం

### గెలుపేకానుకగాఇస్తామంటున్న ఆమనగల్ ప్రజలు





కల్వకుర్తి ఫిబ్రవరి 07 తరంగాలు ప్రతినిధి ఆమనగల్ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున ఆరవ వార్డు పద్య నాయక్ మూడో వార్డు అంజలి రమేష్ గెలిపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం చేపట్టిన లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ ఈ సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ్ నాయక్ మాట్లాడుతూ మూడవ వార్డ్ కౌన్సిలర్ అంజలి రమేష్ ఆరో వార్డ్ కౌన్సిలర్ పత్య నాయక్ ల ప్రజలతో ఇంటింటి ప్రచారంలో పాల్గొని స్థానిక ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ మాటాడుతూ బీఆర్ఎస్ పార్టీకి ప్రజల అభివృద్ధే లక్ష్యమని, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని తెలిపారు.ఆమనగల్ పట్టణాల్లో మౌలిక సదుపాయాల కల్పన, రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ వంటి సమస్యలను బీఆర్ఎస్ ప్రభుత్వమే పరిష్కరించిందన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి, అభివృద్ధిని పూర్తిగా పక్కన పెట్టిందని విమర్శించారు. ఆమనగల్ పట్టణ అభివృద్ధి కోసం అనుభవం ఉన్న బీఆర్ఎస్ పార్టీనిగెలిపించాల్సిన అవసరం ఉందని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థులను భారీమెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో3.6 కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### ఈవీఎం గోదాములను

# పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్ ప్రతినిధి,7 ఫిబ్రవరి, తరంగాలు: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో జిల్లా గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం పరిశీలించారు.కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెల నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లా ఈవీఎం గోదాములను కలెక్టర్ తనిఖీ చేసి, ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించి వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ తనిఖీలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, తహసీల్దార్ శ్రీకాంత్, ఎన్నికల నాయబ్ తహసీల్దార్ రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

Print to PDF without this message by purchasing novaPDF (http://www.novapdf.com/)

జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

### ప్రచారంలో రికార్డు సృష్టిస్తున్నఉంగరం

## గుర్తు స్వతంత్ర అభ్యర్థి లలిత గణేష్ యాదవ్




కల్వకుర్తి ఫిబ్రవరి 7 తరంగాలు ప్రతినిధి
కల్వకుర్తి మున్సిపాలిటీ 8వ వార్డు ఉంగరం గుర్తు స్వసంత్ర అభ్యర్థి లలిత గణేష్ యాదవ్ గెలుపును కాంక్షిస్తూ సుభాష్ నగర్ కాలనీలో బ్యాండ్ బాజాలతో గెలుపు ర్యాలీల ఇంటింటి ప్రచారం చేపట్టిన ఉంగరం గుర్తు లలిత గణేష్ యాదవ్ శుక్రవారం వార్డులో ఉదయం నుండి రాత్రి వరకు సుభాష్ నగర్ కాలనీ ఎనిమిదో వార్డులో ప్రతి గల్లి గల్లి తిరుగుతూ విస్తృత స్థాయిప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ నగర్ కాలనీ వాసులుమాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఎన్నో సంవత్సరాలు పనిచేసిన లలిత గణేష్ యాదవ్ కు కాంగ్రెస్ పార్టీ గుర్తించలేదని కాంగ్రెస్ టికెట్ ఇవ్వలేదని ఆయనకు స్వచ్ఛందంగా సుభాష్ నగర్ కాలనీ ప్రజల కోరిక మేరకు 8వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా ఉంగరం గుర్తు నుండి పోటీ చేయడం జరిగిందని తమ ఓటు అతనికేనని భారీ మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెప్తామని అన్నారు. ఈ సందర్భంగా ఎనిమిదో వార్డ్ స్వతంత్ర కౌన్సిలర్ ఉంగరం గుర్తు అభ్యర్థి లలిత గణేష్ యాదవ్ మాట్లాడుతూ వార్డులోని ప్రతి వీధి, ప్రతి సమస్యపై పూర్తి అవగాహన తమకు ఉందని 24 గంటలు సుభాష్ నగర్ కాలనీ 8వ వార్డు ప్రజలకుఅందుబాటులో ఉంటూ ప్రతి సమస్యను తన సొంత సమ స్యగా భావించి అధికారులతో నాయకులతో మాట్లాడి పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. సుభాష్ నగర్ కాలనీ చాలా వెనుకబడిందని సుభాష్ నగర్ వార్డులో పెండింగ్‌లో ఉన్న సిసి రోడ్లు, విద్యుత్ సమస్యలు,తాగునీటి (నల్ల) సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ వృద్ధాప్య పింఛన్లు, రేషన్ కార్డులు అందేలా చొరవ చూపుతారని హామీ ఇచ్చారు. సామాన్యుడి గొంతు మున్సిపాలిటీలో వినిపించాలన్నా సుభాష్ నగర్ కాలనీ ప్రజలు ఉంగరం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వారు ఓటర్లను అభ్యర్థించారు.ఈకార్యక్రమంలో కోడెల లలిత గణేష్ యాదవ్ తో పాటు బిక్షపతి. శీను. విక్రమ్. ప్రశాంత్. రమేష్.హరి. శీను.శంకర్. బన్నీ ఎనిమిదవ వార్డ్ సుభాష్ నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపల్ ఎన్నికలను పారదర్శకంగా

# నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద



వరంగల్ ప్రతినిధి, 7 ఫిబ్రవరి, తరంగాలు: మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులను ఆదేశించారు.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వర్ధన్నపేట, నర్సంపేట మునిసిపాలిటీలకు సంబంధించిన ఎన్నికల సామగ్రిని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద పరిశీలించారు. ఈ సందర్భంగా బ్యాలెట్ పేపర్లు, సీల్స్, స్టేషనరీ, పోలింగ్‌కు అవసరమైన ఇతర సామగ్రిని క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో ఎక్కడా లోపాలు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఎన్నికల సామగ్రి పంపిణీ నుంచి పోలింగ్ ముగిసేవరకు ప్రతి దశలో జాగ్రత్తలు తీసుకోవాలని, ఎన్నికల నిబంధనలు ఖచ్చితంగా అమలు చేయాలని అన్నారు.పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు పూర్తి స్థాయిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, దివ్యాంగులకు అనుకూలంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఎన్నికల సామగ్రి భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, స్ట్రాంగ్ రూములు, పోలింగ్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు.అలాగే ఎన్నికల విధుల్లో నియమితులైన సిబ్బంది తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని, ఎన్నికల శిక్షణలో ఇచ్చిన సూచనలను పాటించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా విధులు నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ సుమా, మునిసిపల్ కమిషనర్లు సుధీర్ కుమార్, భాస్కర్, ఆర్డీఓ కార్యాలయ డిఎఓ ఫణి కుమార్, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### ఇంటింటికి ప్రచారం చేస్తున్న

## తాటికొండ దుర్గభవాని అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తా

### --ఆదరించి గెలిపించండి

### --14 వ వార్డ్ స్వతంత్ర అభ్యర్థి తాటికొండ దుర్గభవాని



కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,ఫిబ్రవరి.07, తరంగాలు:కే సముద్రం మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డ్ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి వార్డ్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని స్వతంత్ర అభ్యర్థి తాటికొండ దుర్గభవాని, ప్రసాద్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డ్ లో ప్రజలను కలిసి ఓటు అభ్యర్థించారు.కాలనీలో సమస్యలపై తనకు సంపూర్ణ అవగాహన ఉందని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవ చేస్తానని హామీ ఇచ్చారు.స్వతంత్ర అభ్యర్థిగా గాజుల గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో తనను గెలిపించాలని వారు కోరారు. గతంలో 14వ వార్డు స్వతంత్ర అభ్యర్థి తాటికొండ దుర్గాభవానిగాజుల గుర్తుకే మన ఓటుప్రజలకు విజ్ఞప్తిఆశతో ఉన్నవాడికి అధికారం ఇస్తే దోచుకుంటాడు!ఆశయంతో ఉన్నవారికీ అధికారం ఇస్తే అభివృద్ధి చేస్తారు.ఈ ఒక్కసారి పార్టీలకు అతీతంగా నాకు మద్దతు తెలుపగలరని మనవి. మన కేసముద్రం మున్సిపాలిటి 14వ వార్డు అభ్యర్థిగా పోటీచేయుటకు గాను స్వతంత్ర అభ్యర్థిగా తాటికొండ దుర్గాభవాని నామినేషన్ వేయడం జరిగింది.

## విదేశీ ప్రతినిధులకు కాకతీయుల సాంస్కృతిక వారసత్వ పరిచయం



వరంగల్ ప్రతినిధి,7 ఫిబ్రవరి, తరంగాలు: మినిస్ట్రీ ఆఫ్ ఎక్స్టర్నల్ అఫైర్స్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల శిక్షణ కేంద్రంలో నిర్వహిస్తున్న "కెపాసిటీ డెవలప్‌మెంట్ కోర్స్ ఆన్ ఫారెన్ ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్మెంట్" శిక్షణ కార్యక్రమంలో భాగంగా, 15 దేశాల నుంచి వచ్చిన విదేశీ ప్రతినిధులు కాకతీయుల సాంస్కృతిక వారసత్వాన్ని సందర్శించారు.ఫారం డైరెక్ట్ ఇన్వెస్ట్మెంట్ అంశంపై రెండు వారాల పాటు జరుగుతున్న ఈ శిక్షణలో పాల్గొంటున్న ప్రతినిధులకు భారతదేశ సాంస్కృతి, సంప్రదాయాలు, కల్చర్ హెరిటేజ్‌ను పరిచయం చేసే ఉద్దేశ్యంతో శిక్షణలో భాగంగా కాకతీయుల కాలానికి చెందిన ప్రముఖ కట్టడాలను సందర్శింపజేశారు.ఈ సందర్భంగా ప్రతినిధులు ప్రపంచ వారసత్వ కట్టడమైన రామప్ప దేవాలయం, కాకతీయుల రాజధానిగా ప్రసిద్ధి చెందిన వరంగల్ కోట -- నార్త్ గేట్, కుసుమ మహల్, శృంగార బావి, అలాగే చారిత్రక వేయి స్తంభాల దేవాలయంలను సందర్శించారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ సూర్యకిరణ్ విదేశీ ప్రతినిధులకు కాకతీయుల చరిత్ర, వారి ఆధునిక శిల్పకళా సాంకేతికత, పరిపాలనా వ్యవస్థ, సంస్కృతి, సంప్రదాయాల గురించి సమగ్రంగా వివరించారు. కాకతీయుల కట్టడాలలోని శిల్పసౌందర్యం, నీటి నిర్వహణ విధానాలు, నిర్మాణ నైపుణ్యాలను వివరించి ప్రతినిధులను ఆకట్టుకున్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా భారతదేశ ఆర్థిక అభివృద్ధి, విదేశీ వాణిజ్యం, పెట్టుబడుల అవకాశాలతో పాటు భారతదేశ సాంస్కృతిక వైవిధ్యాన్ని కూడా అవగాహన చేయడం జరుగుతోంది.ఈ అధ్యయన పర్యటనలో లెబనాన్, టర్కీ, ఉజ్బెకిస్తాన్, జింబాబ్వే, ఈజిప్ట్, మొరాకో, ఎథియోపియా, టాంజానియా, లైబీరియా, మాలి, బోట్స్వానా, మారిషస్, గ్వాటెమాల తదితర దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు మేలు

### అంబటి లక్ష్మీ మహేందర్ రెడ్డి



కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,ఫిబ్రవరి. 07, తరంగాలు :కేసముద్రం మున్సిపాలిటీ అమీనాపురం 5 వ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అంబటి లక్ష్మీ మహేందర్ రెడ్డి బీసీ కాలనీలో ఇంటింటికి ప్రచారం జోరుగా నిర్వహించడం జరిగింది. ప్రచారంలో దూసుకుపోతూ 5 వ వార్డు అభివృద్ధి చేసే దిశగా అవకాశం ఇవ్వండి మహిళలను ప్రజలను అడగడం జరిగింది. కౌన్సిలర్ గా గెలిపిస్తే అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి జరుగుతుంది కాబట్టి ఆలోచన చేసి ఓటు వేయాలని అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్ల గౌడ్, మిట్ట గడుపుల యాకూబ్,భూలోక రెడ్డి, మాజీ ఎంపిటిసి రవి నాయక్, యారా సాగర్, అంబటి నాగమల్లు, కొనకటి వెంకటరెడ్డి, కొనకటి మధు, లాకావత్ బాలు నాయక్, ఉపేందర్, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

### కల్వకుర్తి మున్సిపాలిటీ అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం

# 13వ వార్డు రామస్వామి యాదవ్ విజయం పక్కా

### బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ జూపల్లి భాస్కరరావు.మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్

కల్వకుర్తి ఫిబ్రవరి 07 తరంగాలు ప్రతినిధి
కల్వకుర్తి మున్సిపాలిటీ అభివృద్ధి బీఆర్ఎస్ పాలనతోనే సాధ్యమని కల్వకుర్తి టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జిలు నాయకులు అన్నారు.మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి జావాజీ రామస్వామి యాదవ్ కు మద్దతుగా కల్వకుర్తి ఇన్చార్జిలు టిఆర్ఎస్ నాయకులు ల తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ మరియు బీజేపీ పార్టీలకు ఓటు వేస్తే కల్వకుర్తి మున్సిపాలిటీ అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని, మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ పాలనతోనే సాధ్యమని ప్రజలకు వివరించారు. ప్రజాపాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చక ప్రజలను మోసం చేసిందని విమర్శించారు.కల్వకుర్తి మున్సిపాలిటీలలో బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన పట్టణ ప్రగతి కార్యక్రమాల ద్వారానే అభివృద్ధి పనులు జరిగాయని,గత రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఓటర్లకు తెలిపారు. కల్వకుర్తి మున్సిపాలిటీ ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన బీఆర్ఎస్ పాలనతోనే సాధ్యమని పేర్కొంటూ మున్సిపాలిటీ సర్వతోముఖాభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో టిఆర్ఎస్ ఇన్చార్జులు జూపల్లి భాస్కరరావు.రమేష్.శివ తదితరులు పాల్గొన్నారు.




Print to PDF without this message by purchasing novaPDF (http://www.novapdf.com/)

# పల్లవి మోడల్ స్కూల్ ను సందర్శించిన ఉన్నతాధికారులు

## పల్లవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఫ్రాంచైజ్ హెడ్ నిధి పాండే ఆచార్య,అకడెమిక్ కోఆర్డినేటర్ కిషోర్

పర్వతగిరి, ఫిబ్రవరి 07,తరంగాలు: నాణ్యమైన విద్య, క్రమశిక్షణ, విలువల ఆధారిత బోధనను లక్ష్యంగా పెట్టుకొని నిరంతరం ముందుకు సాగుతున్న అన్నారం బ్రాంచ్ పల్లవి మోడల్ స్కూల్‌ను పల్లవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఉన్నతాధికారులు సందర్శించారు.ఈ సందర్భంగా పల్లవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఫ్రాంచైజ్ హెడ్ నిధి పాండే ఆచార్య మరియు అకడెమిక్ కోఆర్డినేటర్ కిషోర్ అన్నారం బ్రాంచ్‌కు విచ్చేసి, స్కూల్‌లో అమలవుతున్న మొత్తం విద్యా వ్యవస్థను సమగ్రంగా పరిశీలించారు. తరగతి గదుల బోధన విధానం, ఉపాధ్యాయుల నిబద్ధత, విద్యార్థుల అభ్యాస స్థాయి, క్రమశిక్షణతో పాటు స్కూల్‌లోని మొత్తం విద్యా వాతావరణాన్ని వారు సవివరంగా గమనించారు.







విద్యార్థులు తరగతులలో మరియు తరగతుల వెలుపల నిర్వహించిన వివిధ అకడెమిక్ మరియు కో–కరిక్యులర్ ఆక్టివిటీస్, సాంస్కృతిక కార్యక్రమాలు, అలాగే వారి ప్రతిభను చూసి అధికారులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. చిన్న వయసులోనే విద్యార్థులు చూపిన ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత మరియు నైపుణ్యాలు పల్లవి మోడల్ స్కూల్ – – అన్నారం బ్రాంచ్ విద్యా నాణ్యతకు స్పష్టమైన ఉదాహరణగా నిలుస్తున్నాయని వారు పేర్కొన్నారు.

ఈ సందర్శన సందర్భంగా విద్యా రంగంలో తమ అనుభవాన్ని పంచుకుంటూ ఉపాధ్యాయులకు మరియు విద్యార్థులకు విలువైన సలహాలు, మార్గదర్శకత్వం అందించారు.ఉపాధ్యాయులు ఆధునిక బోధనా పద్ధతులను మరింత సమర్థంగా అమలు చేయాలని, విద్యార్థులు చదువుతో పాటు విలువలు, క్రమశిక్షణ మరియు సాంస్కృతిక అవగాహనను పెంపొందించుకోవాలని సూచించారు.అలాగే పల్లవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ నుండి అన్నారం బ్రాంచ్‌కు అందే అకడెమిక్ సహాయం, శిక్షణ మరియు సలహాలు ఎప్పటికీ కొనసాగుతాయని వారు హామీ ఇచ్చారు. ఫ్రాంచైజ్ స్కూల్‌గా పల్లవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ నిర్దేశించిన ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ, భవిష్యత్తులో ఇంకా మెరుగైన ఫలితాలను సాధించే దిశగా ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు.ఈ సందర్శన పల్లవి మోడల్ స్కూల్ –– అన్నారం బ్రాంచ్‌కు మరింత ప్రోత్సాహాన్ని, ఆత్మవిశ్వాసాన్ని అందించిందని స్కూల్ యాజమాన్యం తెలిపింది. పల్లవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మార్గదర్శకత్వంతో విద్యార్థుల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా మా స్కూల్ నిరంతరం ముందుకు సాగుతుందని పల్లవి మోడల్ స్కూల్ ఛైర్మన్ రాచకొండ అశోక్ చారి, కరెస్పాండెంట్ గంజి మహేందర్, డైరెక్టర్ కోటగిరి రమేష్ పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి..

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

వర్ధన్నపేట ప్రతినిధి, ఫిబ్రవరి 07,తరంగాలు : కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని, అధికార పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.వర్ధన్నపేట మున్సిపాలిటీ 3వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ మహమ్మద్ అఫ్సర్ భాయ్ 7వ వార్డు అభ్యర్థి భుక్య శ్రీలత – రాము ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు విస్తృతంగా ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే నాగరాజు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ సామాన్యుల పక్షాన నిలబడి పనిచేస్తోందని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన అందించడమే పార్టీ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదలు, రైతులు, కార్మికులు,





మహిళలు, యువత సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని అన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటికి తక్షణ పరిష్కారం చూపే నిజమైన ప్రజాస్వామ్య పార్టీ కాంగ్రెస్ పార్టీయేనని స్పష్టం చేశారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు గుర్తిస్తున్నారని, అందుకే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. 3వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి మహమ్మద్ అఫ్సర్ భాయ్ ని భారీ మెజారిటీతో గెలిపించి, వార్డుల అభివృద్ధికి సహకరించాలని ప్రజలను కోరారు. ప్రజల సహకారంతో వర్ధన్నపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు..ఇటీవలే మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సుమారు రూ.294 కోట్ల నిధులతో ఇంటిగ్రేటెడ్ స్కూల్, మినీ స్టేడియం, సబ్ జైలు, మున్సిఫ్ కోర్టు నిర్మాణాలకు శంకుస్థాపన చేశారని తెలిపారు. ఈ పనులలో అవుట్‌సోర్సింగ్ ఉంటే వచ్చే ఉద్యోగాల్లో స్థానికులకే తొలి ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు.

### లేబర్ టర్న్ఓవర్ పెంపుపై

# ఈజీఎస్ పనుల సమీక్ష




వరంగల్ ప్రతినిధి, ఫిబ్రవరి 07,తరంగాలు: జిల్లాలో ఉపాధి హామీ పనులను ప్రతి ప్రతి గ్రామంలో ఓపెన్ చేసి ఎక్కువ మంది కూలీలు పనులకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న ఈజీఎస్ పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఎంపీడీవోలు ఏపీవోలు ఈసీ, ఏపీఎం ల తో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో రాశీరెడ్డి, పంచాయతీ రాజ్ ఈఈ ఇజ్జగిరి, హౌసింగ్ పీడీ శ్రీవాణి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాల్లో కొనసాగుతున్న ఈజీఎస్ పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ రివ్యూ చేయడమైనది.ఉపాధి హామీ కూలీలకు నిరంతర ఉపాధి కల్పించేలా పనులను వేగవంతం చేయాలని, పనుల అమలులో ఎలాంటి లోపాలు తలెత్తకుండా పర్యవేక్షణను మరింత పెంచాలని జిల్లా కలెక్టర్ సూచించారు.హాజరు నమోదు, వేతనాల చెల్లింపులు సకాలంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని, పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు కూలీలకు ఉపాధి అవకాశాలు పెరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈజీఎస్ పనుల ద్వారా ప్రతి గ్రామానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఔషధ మొక్కలు, వివిధ రకాల పూల మొక్కల పెంపకం వంటి కార్యక్రమాలతో ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని పైలట్ గ్రామంగా ఎంపిక చేసి అభివృద్ధి చేయాలని, తద్వారా జిల్లాను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేలా అధికారులు పనిచేయాలని కోరారు.అదేవిధంగా సే ర్ఫ్ కు సంబంధించి బ్యాంకు లింకేజ్ కొత్త సంఘాల ఏర్పాటు గురించి, స్త్రీ నిధి లోన్ గురించి సమీక్షించారు.ఈ కార్యక్రమానికి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### నగరంలో దోమల దండయాత్ర

హైదరాబాద్, : హైదరాబాద్ నగరం గ్లోబల్ సిటీగా వెలుగొందుతోందని పాలకులు చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో మాత్రం సామాన్యుడు దోమల దండయాత్రతో విలవిల ాడుతున్నాడు. తాజాగా ఈ సమస్యపై సినీ దిగ్గజం ఎస్ఎస్ రాజమౌళి కుమారు డు, నిర్మాత ఎస్ఎస్ కార్తికేయ సోషల్ మీడి యా వేదికగా చేసిన ఒక సెటైరికల్ వీడియో ఇప్పుడు నగరంలోహాట్ టాపిక్‌గా మారింది.

# రాష్ట్రంలోనే కల్వకుర్తి మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా.

### కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి. ఫిబ్రవరి 7 తరంగాలు ప్రతినిధి
కల్వకుర్తి మున్సిపాలిటీ రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని కల్వకుర్తి మున్సిపాలిటీ అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు, మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 16వ వార్డు పాసుల లలిత వెంకట్ రెడ్డి వార్డులో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి. కల్వకుర్తి చైర్మన్ అభ్యర్థి బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ తోకలిసిప్రచారనిర్వహించారు, ప్రచారంలోపాల్గొన్నఆయనకు మహిళలుమంగళహారతులతో వీర తిలకం దిద్దుతూ, శాలువాలతో సన్మానం చేస్తూ ఘన స్వాగతం పలికారు. ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి కాంగ్రెస్ పార్టీని భారీమెజార్టీతోగెలిపించుకుంటామని కల్వకుర్తి మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండాఎగరవేసుకుంటామంటూ ప్రజలు ఆయనకు మంగళహారలతో ఘన స్వాగతం పలికారు, ఇంటింటా తిరుగుతావ్ కాంగ్రెస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు,ఈ సందర్భంగా చైర్మన్ అభ్యర్థి బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ మాట్లాడుతూ కల్వకుర్తి మున్సిపల్ అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్ తోనే సాధ్యమని, కల్వకుర్తి మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని కల్వకుర్తి మున్సిపాలిటీ అభివృద్ధి చేయడం జరుగుతుందని వారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక పేదోడి సొంతింటి కల నెరవేర్చే విధంగా ఇందిరమ్మ ఇండ్లను అందించడం జరుగుతుందని ధనిక పేదఅనుతారతమ్యాలు లేకుండా నిరుపేదలకు కూడా సన్నబియ్యం తినాలని ఉద్దేశంతో ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ తో పాటు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదనివారన్నారు.ఆడపిల్ల జన్మిస్తే అమ్మాయి కుటుంబం సభ్యులు 25 వేలు. ఇంటి నిర్మాణానికి జాగలేని వారికి 60 గజాలలో ఇంటి నిర్మాణం చేసి ఇవ్వడం జరుగుతుందని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో రేష్మ బేగం. మాసుల రాజు యాదవ్. రామకృష్ణ. చక్రం. విక్కీ. బాల గౌడ్. సాలం. 16వ వార్డు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి మహమ్మద్ సోఫీ19 వ వార్డ్ లో ఇంటింటి ప్రచారం

### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వెంకటయ్య గౌడ్



కల్వకుర్తి. ఫిబ్రవరి 7 తరంగాలు ప్రతినిది
కల్వకుర్తి మున్సిపాలిటీ సుభాష్ నగర్ 19వ వార్డులో ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి మహమ్మద్ సోఫి తరఫున కాంగ్రెస్ ఇంచార్జ్ మట్ట వెంకటయ్య గౌడ్ ఇంటింటి ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ప్రాంత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు నేడు ప్రతి ఇంటికి చేరుతున్నాయని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలు సామాన్యుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని పేర్కొన్నారు.? కాంగ్రెస్ పార్టీ 19వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మహమ్మద్ సోఫీ మాట్లాడుతూ19 వార్డులో మౌలిక సదుపాయాలైన తాగునీరు, డ్రైనేజీ మరియు రోడ్ల సమస్యల పరిష్కారమే తన ప్రధమ లక్ష్యమని హామీ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహాయ సహకారాలతో 19 వ వార్డు సుభాష్ నగర్ కాలనీ ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దుతానని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గోపిరెడ్డి లక్ష్మి రాంరెడ్డి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు రెహానా బేగం. పురుషోత్తం చారి. వెంకటేష్. రషీద్. కొయ్యల పుల్లయ్య. బొక్కల శ్రీనివాస్. మట్ట భరత్. రేవల్లి రాజు. అలీమ్. తయుబ్ అలీ. ఖయ్యూం. మాసూమ్. జాకీర్. బాబా. ఇర్ఫాన్. గొడుగు చంద్రశేఖర్. శేఖర్. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






Print to PDF without this message by purchasing novaPDF (http://www.novapdf.com/)

# మీ ఇంటి మనిషిగా నన్ను ఆదరించండి

**ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించండి**
**ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సహకారంతో 11వ వార్డును అభివృద్ధిలో శిఖర స్థానంలో ఉంచుతా**
**ఇంటింటి ప్రచారంలో ఈగ దామోదర్ కు మిన్నంటుతున్న ప్రజాదరణ**
**ఈగ దామోదర్ కు అడుగడుగునా ఆప్యాయతతో పలకరింపులు.. ఆశీర్వాదాలు**
**ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ 11వ వార్డు అభ్యర్థి ఈగ దామోదర్**



**వర్ధన్నపేట ప్రతినిధి, ఫిబ్రవరి 07,తరంగాలు :** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా వర్ధన్నపేటలోని 12వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ప్రచారం జోరుగా సాగుతున్నది. పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో చేసిన మోసాలను పట్టణ ప్రజలే గుర్తు చేస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు బ్రహ్మరథం పడుతున్నారు. మాకు ఎన్నికలు రాగానే రంగురంగుల కండువాలు కప్పుకుని వచ్చేవారు వద్దని, ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి, రేషన్ కార్డులతో పాటు సన్నబియ్యం పంపిణీ చేస్తూ.. అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించే ప్రజా ప్రభుత్వమే కావాలంటూ ముక్త కంఠంతో చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 11వ వార్డు అభ్యర్థి ఈగ దామోదర్ ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రచారంలో ఈగ దామోదర్ కు అడుగడుగునా వార్డు ప్రజలు ఆప్యాయతతో పలకరించి, ఆశీర్వాదం ఇస్తున్నారు. ఈ సందర్భంగా రెండు సంవత్సరాలలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను ఇంటింటికి వివరిస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధికత మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఈగ దామోదర్ మాట్లాడుతూ పదేళ్లు అధికారంలో ఉండి ఏమీ ఎలగబెట్టని వారు.. అధికారం లేకుండా అభివృద్ధి ఎలా చేస్తారో చెప్పాలన్నారు. అధికార పార్టీకి ఓటు వేసి గెలిపిస్తేనే అభివృద్ధి జరుగుతుందని ఓటు వేసే ముందు ఒక్కసారి ఆలోచించాలని వార్డు ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా మీ ఇంటి మనిషిగా నన్ను ఆదరించండి. ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించండి. ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు సహకారంతో 11వ వార్డును అభివృద్ధిలో శిఖర స్థానంలో ఉంచుతానన్నారు. ఏ ఆపద వచ్చి అర్ధరాత్రి తలుపు తట్టిన మీ ఇంటి పెద్ద కొడుకుగా నేను ముందు వరుసలో నిలబడి అండగా ఉంటా...ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉండి మీ కష్టసుఖాలలో పాలుపంచుకుంటానని అన్నారు. ఎన్నికలు రాగానే వాడావిడి చేసి పట్టణ ప్రజలను మరోసారి మోసం చేయాలని ప్రతిపక్ష పార్టీలు చూస్తున్నాయని వారి మాటలు నమ్మి మోసపో వద్దని, అధికార పార్టీ కి ఓటు వేసి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వార్డు 11వ వార్డు అభ్యర్థి ఈగ దామోదర్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి అండగా
# ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్

**50 కిలోల బియ్యం,అయిల్ క్యాన్ అందజేసిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి**






**రాయపర్తి, ఫిబ్రవరి 07,తరంగాలు :** మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం, ఆయిల్ క్యాన్ ను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అందజేశారు.
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కిష్టపురం గ్రామంలో నిరుపేద కుటుంబనికి చెందిన గిద్దె యాకయ్య ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం, ఆయిల్ క్యాన్ నుఅందజేశారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ నాయకులు గజావెల్లి ప్రసాద్, సంకినేని ఎల్లస్వామి,స్థానిక నాయకులు అయిన ఇదురు యాకయ్య, ఇదునూరి స్వామి, యాకన్న, గిద్దె యాకయ్య, గిద్దె సోమయ్య, గిద్దె అంజయ్య, మాడిపెల్లి కుమార్, అశోక్, ప్రవీణ్, వేణు,తదితరులు పాల్గొన్నారు.

## గెలిపించే బాధ్యత మీది
# అభివృద్ధి చేయించే బాధ్యత నాది

**-మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**వర్ధన్నపేట పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం**
**మున్సిపాలిటీలో కలిపిన తండాలను గ్రామ పంచాయతీలుగా మారుస్తాం**
**ఎల్లమ్మ గుడి నిర్మాణానికి సొంత నిధులుతో నిర్మాణం చేపిస్తా**
**వర్ధన్నపేట పట్టణ అభివృద్ధికి అదనంగా రూ.10 కోట్లు మంజూరు చేస్తా**
**12 వార్డుల అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని**
**పట్టణ ప్రజలను కోరిన మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**







**వర్ధన్నపేట ప్రతినిధి,07 ఫిబ్రవరి, తరంగాలు:** వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో 12 వార్డులకు సంబంధించి 4,5,6 డీసీ తండా దుర్గమ్మ గుడి దగ్గర , 1,2,3,9,10 సంబంధించి అంబేద్కర్ సెంటర్ నందు, 7,8,11,12 వార్డులకు సంబంధించి ఫిరంగిగడ్డలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత అధికారి కేఆర్ నాగరాజు రోడ్డు షో, కార్నర్ మీటింగ్ నిర్వహించగా ముఖ్యఅతిథిగా రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత జిల్లా ఇన్చార్జి మంత్రిగా వర్ధన్నపేట పట్టణ అభివృద్ధి కోసం అదనంగా 10 కోట్ల రూపాయలు మంజూరు చేయించే బాధ్యత నేనే తీసుకుంటానని అన్నారు. ముఖ్యంగా మున్సిపాలిటీలో కలిపిన తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. నా సొంత డబ్బులతో ఎల్లమ్మ గుడి నిర్మాణం చేయిస్తానని హామీ ఇచ్చారు. ప్రజాప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే ముఖ్యమంత్రి రేవంత్ నేతృత్వంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడం జరిగింది. ఇప్పటికే మున్సిపాలిటీలలో సీసీ రోడ్లు డ్రైన్లు వేసుకున్నాం..మౌలిక సదుపాయాలు కల్పించుకున్నాము. అందరం కలిసి కట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని పుర పోరులో గెలిపించి స్థానిక సమస్యలను పరిష్కారించుకుందామని తెలిపారు. అరులైన పేదలందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇచ్చే బాధ్యత నాది. రెండవ విడత ఏప్రిల్ లో ప్రారంభం అవుతుంది. రాష్ట్రంలో ఇంకా మూడు విడతాలు అర్హులైన ఆడబిడ్డలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం. ప్రజలందరూ ప్రజాప్రభుత్వానికి మద్దతుగా నిలిచి హస్తం గుర్తు మీద ఓటేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించే బాధ్యత మీరు తీసుకోండి, వర్ధన్నపేట మున్సిపాలిటీ అభివృద్ధి చేసే బాధ్యత మేము తీసుకుంటామని తెలపడం జరిగింది. చివరగా ప్రజలందరికీ చెప్పేదే ఒకటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు తెలిపితే అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయి కాని వాళ్ల ప్రతిపక్ష నాయకులు ఇది ఇస్తా అది ఇస్తా అని చెప్పి మాయమాటలు చెప్తారు అలాంటి ప్రలోభాలకు లొంగకుండా అధికార పార్టీకి ఓటు వేసి గెలిపించాలని సందర్భంగా ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ...వర్ధన్నపేట మున్సిపాలిటీని రంగాలుగా అభివృద్ధి చేయడమే నా ప్రధాన లక్ష్మని తెలియజేస్తూ నియోజకవర్గంలోని ఐనవోలు, పర్వతగిరి, హాసన్పర్తి కేంద్రాలలో గెస్ట్ హౌస్లు లేవని, అలాంటి భవనాలు నిర్మించుకోవాల్సిన అవసరం కూడా తనకు లేదని తెలిపారు. పేద ప్రజలకు సొంత ఇళ్లు కల్పించడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇండ్లను తీసుకువచ్చానని, సొంత భవనాలు నిర్మించుకోవడం లేదా భూములు కబ్జా చేయడం తన అలవాటు కాదని స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం మొత్తం 294 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఇందులో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోనే 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్, వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి, సబ్ జైల్, మునిఫ్ కోర్టు, మినీ స్టేడియం వంటి కీలక నిర్మాణాలు చేపడుతున్నామని వెల్లడించారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయ్యాక ప్రాంత ప్రజలకు విద్య, వైద్యం, న్యాయ సదుపాయాలు మరింత అందుబాటులోకి వస్తాయని అన్నారు.
అదేవిధంగా, మరో 35 కోట్ల రూపాయల నిధులతో రహదారులు, డ్రైనేజీ, తాగునీటి సౌకర్యం, వీధి దీపాలు వంటి పలు మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. తండాలు, గ్రామాలు, పట్టణ ప్రాంతాల మధ్య ఎలాంటి తేడా లేకుండా సమానంగా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. తండాలను గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దే విధంగా 100శాతం కృషి చేయాలని మంత్రి ని వారు వెంటనే స్పందించి మూడు నుంచి నాలుగు నెలల్లో గ్రామపంచాయతీగా తీర్చిదిద్దానని హామీ ఇచ్చారు. తండాల్లోని యువత కోసం మినీ స్టేడియం నిర్మాణాన్ని తలపెట్టామని, యువతకు క్రీడా అవకాశాలు పెంచడమే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలుపుతానని ఎమ్మెల్యే నాగరాజు ప్రజలను హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జి, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, మాజీ టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, మాజీ ఎంపీ పసునూరి దయాకర్, మార్కెట్ చైర్మన్ నరకుడు వెంకటయ్య, వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, టౌన్ పార్టీ అధ్యక్షుడు మైస సురేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి, అలిమిరెడ్డి కృష్ణారెడ్డి తో 12వార్డుల అభ్యర్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఇన్చార్జులు, తదితరులు పాల్గొన్నారు.







Print to PDF without this message by purchasing novaPDF (http://www.novapdf.com/)